
సూర్య

www.suryaa.com

ఆదివారం

9.3.2025

# క్షీణిస్తున్న భూసారం
# క్షోబిస్తున్న భూమాత

## ఛైర్మన్‌తో ముఖాముఖి



**నూకారపు సూర్యప్రకాశరావు**
చైర్మన్, నేటి దిన పత్రిక సూర్య

**అమరావతి మునక ప్రాంతం అని తెలిసినా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం రాజధాని రక్షణ కోసం ప్రకాశం బ్యారేజి నుండి వైకుంఠపురం వరకు కృష్ణానదికి కరకట్ట నిర్మాణం చేపట్టనున్నట్లు వార్తలొచ్చాయి. దానివల్ల రాయలసీమకు ఇబ్బందులు వస్తాయంటున్నారు. నిజమేనంటారా?**

**– పి.చంద్రశేఖర్ రెడ్డి, కడప**

అవును శేఖర్గారూ... నేనూ విన్న వార్తల ప్రకారాం ఈ కరకట్ట సుమారు 22కిలోమీటర్లు ఉంటుందట! దీనిలో 18.5కిలోమీటర్లు అమరావతి రాజధాని ప్రాంతంలోనే ఉందట! తొలిదశలో కేవలం 7.2 కిలోమీటర్ల కరకట్టకు రెండు వైపులా రిటెయినింగ్ వాల్స్ నిర్మిస్తారు. అదే విధంగా నాలుగు వరుసల రోడ్డు నిర్మాణం జరుగుతుంది. దీనికి రు. 1300కోట్లు ఖర్చు అవుతుందని ఈ ప్రభుత్వ అంచనా.

ఇంత ప్రజాధనం దుర్వినియోగం చేస్తూ అక్కడ రాజధానిని నిర్మించడం ఆంధ్రప్రదేశ్ కు మంచిది కాదని 2014నుండి రాయలసీమ ఉద్యమకారులేకాదు,మేధావులు కూడా చెబుతూనే ఉన్నారు. కృష్ణానది పై సిద్దేశ్వరం దగ్గర కేంద్రం నిర్మించతలపెట్టిన తీగెల వంతెన నిర్మాణం బదులుగా 'బ్రిడ్జ్ కమ్ బ్యారేజీ' నిర్మించాలని కేంద్రాన్ని కోరలేని రాష్ట్ర ప్రభుత్వం ఇలా వేల కోట్లు రాజధాని రక్షణ కోసం కృష్ణానది గట్టున కుమ్మరించాలనుకోవడం విచిత్రంగా లేదూ. రాయలసీమ ప్రాంతం నుండి పారిపోయే వరద జలాలను రాయలసీమ ప్రాంతంలో ఉన్న రైతాంగానికి అందించడానికి మన తుంగభద్ర కృష్ణానదుల పై ప్రాజెక్టులను నిర్మిస్తే విజయవాడ అమరావతి ప్రాంతాలకు వరద ముప్పు తగ్గించవచ్చు అనేది. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం గ్రహించి కరకట్టకు పెట్టే వేల కోట్లను రాయలసీమ ప్రాంతంలో ప్రాజెక్టులను నిర్మించడానికి పెడితే శాశ్వతముగా అమరావతి విజయవాడ నగరాలను రక్షించవచ్చును.

చిత్రమేమిటంటే, రాయలసీమ మీద బ్రిటిష్ వాళ్లే ఎక్కువ దృష్టి పెట్టి ఈ ప్రాంతంలో కరువుకష్టాలు తగ్గించేందుకు చాలా ప్రయత్నించారు. స్వాతంత్ర్యం వచ్చాకే రాయలసీమను నిర్లక్ష్యం చేయడం ఎక్కువగా కనిపిస్తుంది. ఈ ప్రాంతంలో 18వ శతాబ్దంలో దాతు, డొక్కల కరవులు వచ్చాయని చెబుతారు.వేలా మంది ఆకలితో మాడి చచ్చిపోయారని పెద్దలు గుర్తు చేస్తుంటారు. డెక్కల కరువులు కథలూ వూరూర వినబడతాయి. రాయలసీమ ప్రాంతంలో ఉన్న ప్రజలు 'అన్నమో రామచంద్ర' అని అలమటిస్తున్నపుడు, అప్పటి పాలకులుగా ఉన్న తెల్లోళ్లకు దయ కలిగి మెకెంజీ అనే అధికారి ఆధ్వర్యంలో నల్లమల దట్టమైన అడవులలో గుర్రాల పై వెళ్లి సర్వే చేయించి ప్రాజక్టుల కట్టే సాధ్యాసాధ్యదాలను పరిశీలించారు. క్రిష్ణానది సిద్దేశ్వరం దగ్గర, సప్తనదుల కలయిక తర్వాత, భారీ రెండు కొండల మధ్య చిన్న పాయగా ఉధృతంగా పారుతూ పోయే ప్రదేశంలో అలుగు నిర్మించాలని భావించారు. రాయలసీమ ,తెలంగాణా ప్రాంతంలో ఉన్న ప్రజలకు వరద నీటిని మళ్లించి కాపాడాలనే చిత్త శుద్ధితో వాళ్లు ఆపని చేశారు. సిద్దేశ్వరం-అలుగు నిర్మణానికి శంకుస్థాపన చేయడం జరిగింది.

**ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నారాయణపేటలో జరిగిన బహిరంగసభలో రేవంత్ మాట్లాడుతు కేసీఆర్ వల్లే చంద్రబాబునాయుడుతో పంచాయితీ మొదలైనట్లు ఆరోపించాడు. ఏపీ ప్రభుత్వం ప్రతిరోజు 10 వేల క్యూసెక్కుల నీటిని తరలించుకుపోతున్నట్లు మాజీమంత్రి హరీష్ రావు పెద్దఎత్తున రేవంత్ పై ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. చంద్రబాబుతో రేవంత్ కున్న వ్యక్తిగత స్నేహంవల్లే నీటిని తరలించుకుని వెళుతున్నా తెలంగాణ ప్రభుత్వం ఏమీ మాట్లాడటంలేదని హరీష్ తీవ్రంగా ఆరోపించారు నిజంగానే రేవంత్ చంద్రబాబుల మధ్య పంచాయితీ జరుగుతుందా?**

**వి. సంధ్యారాణి, హైదరాబాద్**

అవును నేనూ విన్నాను సంధ్యగారూ అప్పట్లో జగన్ కు అనుకూలంగా కేసీఆర్ వ్యవహరించారనే కాసేపు అనుకుందాము. కేసీఆర్ ఉదాసీనంగా వ్యవహరించబట్టే ఏపీలో ప్రాజెక్టులకు తెలంగాణ నీళ్ళని తరలించుకుని పోతున్నదీ నిజమే అనుకుందాం. మరిపుడు రేవంత్ చేస్తున్నదేమిటి ?

చంద్రబాబు ముఖ్యమంత్రి అయినదగ్గర నుండి ప్రతిరోజూ 10 వేల క్యూసెక్కుల నీటిని ఏపీ ప్రభుత్వం తీసుకుంటోందని హరీష్ చేసిన ఆరోపణలు వాస్తవమే అని అర్ధమవుతోంది. ఎందుకంటే ఇపుడు రోజుకు చంద్రబాబు ప్రభుత్వం తీసుకుంటున్న 10 వేల క్యూసెక్కుల నీటికి కేసీఆర్ నిర్వాకమే కారణమని రేవంత్ అనటమే ఆశ్చర్యం. అంటే, ఇపుడు ఏపీ ప్రభుత్వం ప్రతిరోజు 10 వేల క్యూసెక్కుల నీటిని తరలించుకుపోతున్నదని రేవంత్ అంగీకరించినట్లే కదా.

ఇపుడు చంద్రబాబు ప్రభుత్వం నీటిని తరలించుకుపోవటానికి అప్పట్లో కేసీఆర్ ఉదాసీనంగా వ్యవహరించడమే కారణమని రేవంత్ అనటంలో అర్ధమేలేదు. పదేళ్ళ అధికారంలో కేసీఆర్ తప్పులుచేశారనే కదా జనాలు ఓడించి కాంగ్రెస్ కు అధికారం కట్టబెట్టింది. అప్పట్లో కేసీఆర్ చేసిన తప్పునే ఇపుడు తానూ చేస్తానని రేవంత్ అనటంలో అర్ధముందా ? తెలంగాణ ప్రయోజనాలకు కట్టుబడి ఉండటమే నిజమయితే, ఏపీ ప్రభుత్వం తీసుకుపోతున్న నీటివల్ల నిజంగానే తెలంగాణకు అన్యాయం జరుగుతున్నట్లయితే వెంటనే ఏపీ ప్రభుత్వం తీసుకువెళుతున్న నీటిని రేవంత్ అడ్డుకోవాలి. అప్పుడు కదా తెలంగాణకు రేవంత్ న్యాయంచేసినట్లయ్యేది. ఒకవేళ ఏపీ ప్రభుత్వం తీసుకెళుతున్న 10 వేల క్యూసెక్కుల నీటి విషయంలో హరీష్ ఆరోపణలు తప్పయితే అదే విషయాన్ని రేవంత్ బహిరంగంగా జనాలకు చెప్పాల్సింది. హరీష్ ఆరోపణలు ఏ విధంగా తప్పో జనాలకు వివరించుండాలి. చంద్రబాబుతో ఇపుడు తనపంచాయితీకి పదేళ్ళ కేసీఆర్ అధ్వాన్నపాలనే కారణమని రేవంత్ సమర్ధించుకుంటే తెలంగాణ జనాలు క్షమించరు.

## లెజెండ్

# ఆంధ్రా ఫ్రాయిడ్ అన్నపురెడ్డి



**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

**(గతవారం తరువాయి)**

'మిసిమి' మాసపత్రిక సంపాదకునిగా 1996 -2011ల మధ్య వ్యవహరించారు. అన్నపరెడ్డి తాము అధ్యయనం చేసిన అంశాలపై విస్తృతంగా రచనలు చేశారు. మొత్తం 83 గ్రంథాలు, 16 వేల పుటల్లో అవి పాఠకులకు అందుబాటులో ఉన్నాయి. వీటిలో పలు పుస్తకాలు పదుల సంఖ్యలో పునర్ముద్రణలు పొందాయి. పలు విశ్వ విద్యాల యాల్లో పాఠ్య పుస్తకాలుగా, రిఫరెన్స్ గ్రంథాలుగా ఉన్నాయి. బౌద్ధాన్ని కూలంకషంగా అధ్యయనం చేసిన ఆయన తన జీవితాచరణని బౌద్ధానికే పూర్తిగా అంకితం చేశారు. 1988లో రాసిన 'మానవీయ బుద్ధ' పుస్తకం మొదలుకుని, కొన్ని నెలల కిందట వెలువడిన 'అంగుత్తర నికాయం' సంపుటాల వరకూ ఆయన రాసినన్ని బౌద్ధ గ్రంథాలు దేశంలోనే ఇంకే భాషలో కూడా ఎవరూ రాయలేక పోవడం విశేషం. అన్నపరెడ్డి తన స్వీయ చరిత్రను 'అనాత్మవాది ఆత్మకథ (అలాత చక్ర)' పేరుతో రాశారు.

శాంతియుత సమాజానికి బుద్ధుని బోధనలే శరణ్యమని ఆయన చెప్పే వారు. బౌద్ధమతం అవలంబించిన తర్వాత అయన "అన్నపరెడ్డి బుద్ధఘోషుడు" అనే పేరుతో కూడా రచనలు చేశారు. ఇతనికి "బుద్ధరత్న", "సద్ధర్మ మహోపా ధ్యాయ" అనే బిరుదులు ఉన్నా యి. మొత్తం 75కు పైగా రచనలు చేశారు.

విశాఖలో డెమోక్రటిక్ స్టూడెంట్ యూనియన్లో కీలక బాధ్యతలు నిర్వర్తించారు. తార్కిక ఆలోచన లను పంచుకున్నారు. చదువు పూర్తయ్యాక తెనాలిలోని వియస్ఆర్ కాలేజీలో తర్కశాస్త్ర అధ్యాపకునిగా ఉద్యోగంలో చేరారు. అక్కడే ప్రముఖ రచయిత, విద్యావేత్త జివి కృష్ణారావుతో పరిచయం, స్నేహం అతనికి పెంపొందాయి. తనలోని సృజనాత్మకతకు ఆయనే ప్రేరణ అంటారు అన్నపరెడ్డి.

బాల్య, కౌమారదశల్లో ఎదురైన సమాజ అసమానతలు, అవమానాలు అన్నపరెడ్డిని హేతువాదం వైపు నడిపించాయి. త్రిపురనేని రామస్వామి రాసిన శంభూక వధ, యథార్థ రామాయణం, యథార్థ ప్రహ్లాద చరిత్ర, సూత పురాణం వంటివాటిని అన్నపరెడ్డి అధ్యయనం చేశారు. ఊరి రచ్చబండ మీద చెప్పే పురాణ ప్రసంగాలకు అడ్డుతగిలి, హేతు దృష్టితో ప్రశ్నలు వేసేవారు. అలా హేతు వాదినయ్యాను, నాస్తికుడిని అయ్యాను. ఈ రెండింటితో పాటు తరవాత బుద్ధుడు వచ్చి, నన్ను ఆనుభవిక వాదినీ, మానవతా వాదినీ చేసాడని ఆయన పేర్కొన్నారు.

చదువుకునే రోజుల్లోనే సిగ్మండ్ ఫ్రాయిడ్ సిద్ధాంతాలపై నిశితంగా అధ్యయనం చేశారు. మనో విజ్ఞాన శాస్త్రాన్ని అవపోశన పట్టారు. కాలేజీ మాగజైన్కు 'ఫ్రాయిడిన్ థియరీ ఆఫ్ సెక్సువా లిటీ' అనే వ్యాసాన్ని రాశారు. ఇది పలువురి ప్రశంసలందు కున్నారు. సహాధ్యాయిలు ఆయన్ని 'ఆంధ్రా ఫ్రాయిడ్' అని పిలవడం ప్రారంభించారు. అయితే తన అధ్యయనాన్ని అన్నపరెడ్డి అక్కడితో ఆపలేదు. ఆ ప్రేరణతోనే 'స్వప్న సందేశం' అనే పుస్తకాన్ని రాశారు. సిగ్మండ్ ఫ్రాయిడ్ కలలకు అర్థం చెప్పడం ఎలా? నాగరికత దాని అపశ్రుతులు, మనసు-మర్మం, మనసు గతినే మార్చిన ఫ్రాయిడ్..' తదితర పుస్తకాలను రాశారు.

"నా ఉద్దేశంలో చాలామంది రచయితలు - అందరూ అని అనను - గానుగెద్దు పోకడలనే పోతున్నారు రోకంటి పాట పాడుతున్నారు. తమ స్వతంత్ర విచార ధారను సాగించలేక పోతు న్నారు. మౌలిక ప్రశ్నలను లేవనెత్త సాహసించలేక పోతున్నారు. బ్రతుకు వెనుక దాగివున్న రహస్య సూత్రం ఏమిటి?... ఏ రచయితా ఆలోచించడం లేదు"...అని అభిప్రాయాన్ని పదేపదే వ్యక్తం చేస్తుండే వారు. అన్నపరెడ్డి వెంకటేశ్వరరెడ్డి(84) 2021 మార్చి 9న ఈ లోకాన్ని వదిలి వెళ్లారు

## నవ కవిత్వం

### ఎండ్రుకిచ్చలు !




క్షణానికోసారి పార్టీలు మారే..
రాజకీయ ప్రతి నాయకుల్ని చూసి..
ఊసరవెల్లి సిగ్గుపడుతుంది !
పేదల రక్తాన్ని లంచాల రూపంలో..
టేబుల్ పై నుంచే లాగేసే
అక్రమార్కుల్ని..
చూసి జలగ జడుస్తున్నారు !
నమ్మి మోసాలు చేసే..
నరక రూప నరులను చూసి..
చేపల గాలం గాబరా పడుతోంది !
అబలను చూసి సొంగ కార్చే..
మృగాళ్ల రోత చేతలను చూసి..
వన్యమృగాలు ఛీ కొడుతున్నాయి !
ఎదిగే మిత్రుడి కాళ్లను..
వెనక్కిలాగే హిత శత్రువులను
చూసి..
ఎండ్రికిచ్చలు ఎగతాళి చేస్తున్నాయి
గడ్డి తిని అమాయకంగా వంచే..
అమానవ అసురుల్ని చూసి..
మన్ను తినే మంజరగున్నల మతి
పోతోంది !
ఆకులు నాకేటోని మూతులు..
నాకేటోడిని అడుక్కుతినే నరుల్ని
చూసి..
గుంట నక్కలు గుబులు
పడుతున్నాయి !
దురాశ బురదలో బొర్లుతూ..
అశుద్ధ ఆమ్యామ్యాలు తినే
దుర్మార్గుల్ని..
చూసి పందులు పరేషాన్
అవుతున్నాయి !

**మధుపాలీ , 949700037**

## లేఖలు




**ముఖచిత్ర కథనం**
**ఈ వారం మొబైల్ వరల్డ్ 2025 గురించి మాకు తెలియని ఎన్నో వివరాలు అంఇంచిన రచయిత విజయ కుమార్‌కు ధన్య వాదాలు సందర్భాను సారం ఈ రచన ప్రచురణ బాగుంది.** అన్ని పత్రికలకు విభిన్నంగా భిన్న అంశాలను ముఖపత్ర కథనాలుగా ప్రచురి స్తున్న మీకు, సంపాదక వర్గానికి, యాజమాన్యానికి ధన్యవాదాలు. ఈ తరహా మరిన్ని కథనాలు ప్రచురించాలని కోరుతున్నా ము. సందర్భాను సారంగా మన పత్రికలో ప్రత్యేక వ్యాసా లు రాయించి ప్రచురిస్తున్న మీకు, సంపాదక వర్గానికి కృతజ్ఒతలు. తెలుగు భాషపైనా ఓ ప్రత్యేక కాలమ్ నిర్వహిస్తే బాగుం టుంది. భాషను మర చిపోయి బావ దారిద్రంలో ఉన్న వారికి ఉపయోగ పడుతుందని నా మనవి.

**– వారాంతపు రజనీ, వరంగల్**
**–బి మధుశేఖర్, హైదరాబాద్**

**సినిమా రివ్యూలు బాగున్నాయ్**
వారం వారం విడుదలవుతున్న చిత్రా లలో మంచి చెడ్డలను, నటీ నటులు, సాంకేతిక నిపుఫణుల పనితీరును అర్ధవంతంగా వివరి స్తున్న విశ్లేషకు లకు ధన్యావాదా లు. ప్రధానంగా థియేటర్లలోకి రాకుండా ఓటిటికే పరిమితమవు తున్న సినిమా లపైనా విశ్లేషణలే చేస్తుండటం హర్షించదగ్గది.

**– ముక్కామలపద్మావతి, హైదరాబాద్**

**కథలు బాగున్నాయి**
వారం వారం ప్రచురిస్తున్న కథలు బాగున్నాయి కొత్త రచయితలకు మీరం దిస్తున్న ప్రోత్సాహం బాగుం ది. . రచిత కథనాన్ని బాగా నడిపిస్తున్నారు. మంచి రచ నలు అందిస్తున్న మీకు ధన్యవా దాలు

**–శ్రీవల్లి తన్మయ్, హైదరాబాద్,**


## సిగ్గు ఎగ్గు ఏమీ లేవు



ఒరేయ్ అబ్బాయి
మాకు పెద్ద పట్టింపులు ఏమీ లేవు
సిద్ధాంతం రాద్ధాంతం అసలే లేవు
పెద్దగా బాధపడేది లేదు
ఇంపోర్టెడ్ నాయకులు
ఇంపార్టెంట్ మనీ
ఇన్స్టంట్ కోటరు
నా ఇన్సాపి ఓటరు
ఒకరికి అధికారం కావాలి
మరొకరికి పదవి కావాలి
మనందరికీ డబ్బు కావాలి
మా చదువులు సంస్కారం లేనివి
ఇప్పుడు
ఎలుకను రక్షించమని
మనందరమూ
పిల్లిని వేడుకోవాలి
కొందరం సంతోషపడాలి
గంపగుత్తగా
మనందరము
గొర్రెలము కానందుకు
(ఎమ్మెల్సీ ఎన్నికలలో విపరీత
పోకడలకు నిరసనగా)

**డా. ఎడ్ల కల్లేశ్**
**9866765126**






page 4_Layout 1 08-03-2025 15:08 Page 1



సూర్య బుడత

బాలల కథ

## తెలివితేటలు(కథ)


అనగనగా ఒక అడవి. ఆ అడవిలో పులి ఒకటి ఉండేది. పులి అడవిలో గల జంతువులును విచక్షణ రహితంగా చంపుకుతినేది. రోజుకు ఐదు ఆరు జీవ్రులన్ర పొట్టనపెట్టుకునేది.ఒకటి రెండు జీవులను తిని మిగిలిన జీవులును వదలి పోయేది.కేవలం తను శక్తి వంతురాలనని చాటడానికే అన్నీ జీవులును చంపేది. పులి తీరుకి అడవి జంతువులు హడలి పోయేవి.ఎప్పుడు ఏ మూల ఏ జీవిని పులి చంవ్రుత్ర్ందోనని భయంతో సగం చచ్చేవి. అడవి జంతువుల బతుకు భయం భయం గా మారింది.పులి బాధ పడలేక కొన్ని జంతువులు ఆ అడవి వదిలి వేరే అడవికి వలస వెళ్లిపోయాయి.ఇలా పులి స్రృష్టిస్తున్న మారణ కాండకు ఎదురు లేకపోయింది. పులి బాధ పడలేని అడవి జంతువులన్నీ ఒక చోట సమావేశామయ్యాయి.ఆ సమావేశంలో నిత్యం చస్తూ బతికే బతుకొ ద్దనుకున్నాయి.బతికిన కొన్ని రోజులైనాప్రశాంతంగాబతకాలనితీర్మానించుకున్నాయి. ఆ తీర్మానం ప్రకారం పులికి ఆహారంగా రోజుకో జంతువు వెళ్ళటానికి నిర్ణయించుకున్నాయి. అదే విషయం పులితో వినయంగా చెప్పి బ్రతిమాలాడి ఒప్పించుకున్నాయి.ఈ ఒప్పంద విషయం సింహానికి తెలియదు.


ఒప్పందం ప్రకారం రోజుకో జంతువు పులి ఉన్న గుహకు ఆహారంగా వెళ్ళేవి. అలా కొన్ని రోజులు గడిచిన తరువాత నక్క వంతు వచ్చింది.నక్క పులికి ఆహారంగా వెల్లింది.నక్కను చూస్తూనే పులి, "ఎత్తులుకు, జిత్తులుకు, పైఎత్తులుకు ,తెలివితేటలకు నక్క పెట్టింది పేరు. నక్క తెలివితేటలు గురించి అడవి జంతువులు కథలు కథలుగా చెప్పుకుంటాయి. ఆ తెలివితేటలున్న నక్క మెదడు నాకు కావాలి.ఇంత కాలం అడవి జంతువులను తిని నా భుజబలం మరింత పెంచుకున్నాను. ఇప్పుడు నీ మెదడు తిని నా బుద్ధి బలం పెంచుకుంటానుఅప్పుడు ఇక అడవిలో ఎదురుండదు "అంది.నక్క చిన్నప్పుడు మేతకు పోయి సింహానికి ఎదురు పడ్డాను. సింహాం ఇలాగే చెప్పి నా మెదడు అడిగింది. ఇవ్వనంటే చంపుతానంది. అలా నా మెదడనుసింహానికి అప్పుడే ఇచ్చేసాను. అప్పుటి నుండీ నా తెలివితేటలు సింహానికి పోయాయి. నేను ఒట్టి తెలివితక్కువ





దానినైపోయాను అంది నక్క. "నీకు తెలివితేటలు లేవంటే నేనెలా నమ్మేది "అంది పులి."ఆ తెలివితేటలే ఉంటే ఏదో ఉపాయంతో ఇప్పుడు నీకు ఆహారంగా రాకుండా తప్పించుకునేదాన్ని"అంది నక్క అమాయకంగా నటిస్తూ. నక్కమాటలు పులికి నిజంగానే తోచాయి. నక్క నిజమే చెబుతుంది అనుకుంది పులి."మరి నీ తెలితేటలు సింహాం దగ్గర ఉన్నాయి అనటానికి రుజువు "పులి అడిగింది నక్కను ."సింహాం ఆ తెలివితేటలు వాడే నీలాంటి బలవంతుణ్ణి బోల్తా కొట్టిస్తుంది. ఇంత వరుకు సింహాం గాని సింహాం పిల్లలు గాని నీకు ఆహారంగా వచ్చారా?సింహాం ఏదో ఉపాయంతో నీ బారి నుంచి తప్పించుకుంటుంది. నీకు నా తెలివితేటలు కావాలంటే సింహాన్ని చంపి సింహాం మెదడు తిను. అప్పుడు అడవికి రాజువు నువ్వే "అని పులికి నక్క వివరించింది. నిజమే సింహాం ఏదో ఉపాయం ఆలోచించి నా నుండీ తప్పుకు తిరుగుతుంది. ఆ సింహాన్ని వదలకూడ దం టూ పులి సింహాపైకి ఊరికింది. సింహంతో పోరాడింది. సింహాం పంజా దెబ్బకు చచ్చిపోయింది . పులి బెడద అడవి జంతువులుకు తప్పింది.తన అపార తెలివితేటలతో అడవిలోని జంతువులును కాపాడిన నక్క "తెలివితేటల"ను అడవి జంతువులన్నీ మెచ్చుకున్నాయి.

**రాళ్లబండి సంగంనాయుడు 9490935258**



# సమ్మర్లో తప్పకుండా వాడాల్సిన ఫేస్ ప్యాక్స్ !



వేసవిలో తీవ్రమైన ఎండ, చెమట, కాలుష్యం వివిధ చర్మ సమస్యలను కలిగిస్తాయి. కాబట్టి మన చర్మానికి ప్రత్యేక శ్రద్ధ అవసరం. ఈ సీజన్లో, చర్మాన్ని చల్లబరచడానికి , రిఫ్రెష్ చేయడానికి సహజమైన ,ఇంట్లో తయారుచేసిన ఫేస్ ప్యాక్లు చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. ఈ ప్యాక్లు చర్మాన్ని హైడ్రేట్ చేయడమే కాకుండా, సూర్యుని హానికరమైన కిరణాల నుండి రక్షణ కల్పించడం ద్వారా ముఖాన్ని ప్రకాశవంతం చేయడంలో సహాయపడతాయి.

చర్మ రకాన్ని బట్టి వివిధ ఫేస్ ప్యాక్లను తయారు చేసుకోవచ్చు. ఇవి ప్రతి ఒక్కరి చర్మాన్ని చల్లబరచడానికి, పోషించడానికి, మెరుపును ఇవ్వడానికి అనుకూలంగా ఉంటాయి. జిడ్డు చర్మం అయినా, సాధారణ చర్మం అయినా, లేదా పొడి చర్మం అయినా, వేసవిలో ఈ ఫేస్ ప్యాక్లను ఉపయోగించడం వల్ల చర్మానికి తాజాదనాన్ని , ప్రశాంతతను ఇస్తాయి. మరి ఇన్ని ప్రయోజనాలు ఉన్న సమ్మర్ ఫేస్ ప్యాక్లను ఎలా తయారు చేసుకుని వాడాలనే విషయాలను గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

**సమ్మర్లో తప్పకుండా వాడాల్సిన ఫేస్ ప్యాక్స్:**

**గంధం , రోజ్ వాటర్ ఫేస్ ప్యాక్ :**

వేసవి రోజుల్లో చర్మాన్ని చల్లబరచడానికి , రిఫ్రెష్ చేయడానికి గంధం, రోజ్ వాటర్ ఫేస్ ప్యాక్ చాలా బాగా ఉపయోగపడుతుంది. గంధం చర్మాన్ని చల్లబరుస్తుంది. అంతే కాకుండా రోజ్ వాటర్ చర్మాన్ని ప్రకాశవంతంగా చేయడంలో సహాయపడుతుంది. ఇది యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటుంది. ఈ ప్యాక్ వేసుకోవడం వల్ల ముఖం కాంతివంతంగా మారుతుంది. అంతే కాకుండా సూర్యుని హానికరమైన కిరణాల నుండి రక్షణ అందిస్తుంది.

**వాడే విధానం:** తగిన మోతాదుల్లో గంధపు పొడి, రోజ్ వాటర్ కలిపి మందపాటి పేస్ట్ లాగా చేసి ముఖానికి అప్లై చేయండి. 15-20 నిమిషాల తర్వాత కడిగేయండి.

**దోసకాయ, టమోటా ఫేస్ ప్యాక్ :**

దోసకాయ, టమోటా ఫేస్ ప్యాక్ వేసవిలో జిడ్డుగల చర్మాన్ని చల్లబరచడానికి , అదనపు నూనెను నియంత్రించడానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. దోసకాయ చర్మాన్ని హైడ్రేట్ చేస్తుంది. టమోటాలలో ఉండే లైకోపీన్ చర్మాన్ని ప్రకాశవంతం చేయడంలో సహాయపడుతుంది. అంతే కాకుండా ఈ ప్యాక్ చర్మాన్ని రిఫ్రెష్ చేస్తుంది. మొటిమలను కూడా తగ్గిస్తుంది.

**వాడే విధానం:** కాస్త దోసకాయ, టమోటా రసం తీసి వాటిని కలిపి ముఖానికి అప్లై చేసి 15-20 నిమిషాల తర్వాత శుభ్రం చేయండి.

**పసుపు, శనగపిండి ఫేస్ ప్యాక్ :**

పసుపులో యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉన్నాయి. ఇవి వేసవిలో వచ్చే మొటిమలను నయం చేయడంలో సహాయపడతాయి. శనగపిండి చర్మాన్ని శుభ్రపరుస్తుంది. అంతే కాకుండా ముఖాన్ని ప్రకాశవంతం చేస్తుంది. ఈ ప్యాక్ సాధారణ చర్మానికి అనువైనది. ఎందుకంటే ఇది చర్మాన్ని శుద్ధి చేసి సహజమైన మెరుపును ఇస్తుంది.

**వాడే విధానం:** పసుపు, శనగపిండిని పేస్ట్ లా చేసి ముఖానికి అప్లై చేసి, 15 నిమిషాలు ఆరనివ్వండి. తర్వాత శుభ్రం చేయండి.

**వేప, పెరుగు ఫేస్ ప్యాక్ :**

వేసవిలో మొటిమలు పెరుగుతాయి. ముఖ్యంగా చర్మంలో నూనె , ధూళి పేరుకుపోయినప్పుడు. వేపలో మొటిమలను తగ్గించడంలో సహాయపడే యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉన్నాయి. పెరుగు చర్మాన్ని మృదువుగా , హైడ్రేటెడ్గా ఉంచుతుంది. ఈ ప్యాక్ చర్మాన్ని చల్లబరుస్తుంది. అంతే కాకుండా మొటిమల నుండి ఉపశమనం ఇస్తుంది.

**వాడే విధానం: :** కాస్త వేప పేస్ట్లో పెరుగు కలిపి ముఖానికి అప్లై చేసి, 20 నిమిషాల తర్వాత శుభ్రం చేయండి.

**5. బంగాళదుంప, తేనె ఫేస్ ప్యాక్ :**

వేసవి రోజులలో నిర్జీవంగా మారిన చర్మానికి బంగాళదుంప , తేనె ఫేస్ ప్యాక్ చాలా బాగా ఉపయోగపడుతుంది. బంగాళదుంప చర్మాన్ని ప్రకాశవంతం చేయడంలో సహాయపడే బ్లీచింగ్ లక్షణాలను కలిగి ఉంటుంది. తేనె చర్మాన్ని హైడ్రేట్ చేసి మృదువుగా చేస్తుంది. అంతే కాకుండా ఈ ప్యాక్ చర్మం కోల్పోయిన మెరుపును తిరిగి తెస్తుంది.

**వాడే విధానం:** 1 టేబుల్ స్పూన్ బంగాళదుంప రసంలో కాస్త తేనె కలిపి పేస్ట్ లా చేసి ముఖానికి అప్లై చేయండి. 15 నిమిషాల తర్వాత ముఖాన్ని శుభ్రం చేయండి.

---

# ప్రతి ఇంట్లో.. తప్పకుండా ఉండాల్సిన మొక్కలు !




కొన్ని రకాల చెట్లు, మొక్కలు చాలా అద్భుతమైన లక్షణాలను కలిగి ఉంటాయి. ఈ మొక్కలను ఇంట్లో ఉంచుకోవడం వల్ల అనేక రకాల సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. ఈ మొక్కలు ఇంట్లోని గాలిని శుభ్రం చేయడమే కాకుండా సంపద, శ్రేయస్సు, గౌరవాన్ని పెంచుతాయి. అందుకే ఈ చెట్లు, మొక్కలు కూడా ప్రతి ఇంట్లో తప్పకుండా నాటాలి.ఈ మొక్కలు ఉన్న ఇళ్లలో శ్రేయస్సు ఉంటుంది. అంతే కాకుండా శుభం కలుగుతుందని నమ్ముతారు. ఈ మొక్కలు సంపద, ఆనందం, శ్రేయస్సును ఆకర్షిస్తాయని వాస్తు శాస్త్రంలో కూడా చెప్పబడింది. మరి ఎలాంటి మొక్కలు ఇంట్లో తప్పకుండా పెంచాలనే విషయాలను గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

**జాడే మొక్క:**

చిన్న గుండ్రని ఆకులు కలిగిన ఈ అందమైన జాడే మొక్క ప్రతి ఇంట్లోనూ ఉండాలి. జాడే మొక్క ఇంటికి అదృష్టం , శ్రేయస్సును తెస్తుందని నమ్ముతారు. ఇది ఆఫీసు డెస్క్ లేదా ఇంటికి అనువైన మొక్క ఇది అభివృద్ధికి ప్రతీక అని కూడా చెబుతారు. విజయం, సంపదను ఆకర్షించడంలో జాడే మొక్క చాలా ప్రభావ వంతమైనదిగా పరిగణించబడుతుంది.

**పీస్ లిల్లీ:**

పీస్ లిల్లీ అనేది ఎక్కువ కేర్ తీసుకోకపోయినా కూడా పెరిగే మొక్క. దీనిని మీరు ఇంటి లోపల లేదా ఆరుబయట కూడా పెంచుకోవచ్చు. ఇది ఇంట్లో లేదా ఆఫీసులో అదృష్టం, శాంతిని తెచ్చే మొక్కగా చెబుతారు. దీన్ని ఇంటి లోపల పెంచడం కూడా చాలా సులభం. ఇది గాలిని శుద్ధి చేసే మొక్క. అంతే కాకుండా ఇది గదిని తాజాగా ఉంచుతుంది. అంతే కాకుండా ఈ మొక్క శాంతి, సామరస్యం, ఆధ్యాత్మిక వృద్ధిని సూచిస్తుంది. శాంతిని పెంపొందించడానికి , స్థలం నుండి ప్రతికూల శక్తిని తరిమికొట్టడానికి మీరు ఇంటి ప్రధాన ద్వారం దగ్గర లేదా పడకగదిలో పీస్ లిల్లీ మొక్కను పెట్టుకోవచ్చు.

**వెదురు మొక్క:**

వెదురు మొక్క అత్యంత ప్రజాదరణ పొందిన ఇండోర్ ప్లాంట్లలో ఒకటి. దీనిని పెంచడం చాలా సులభం. ఇది ఇంటి అలంకరణకు కూడా సరైన మొక్క. ఫెంగ్ షుయ్ ప్రకారం, వెదురు మొక్క మీ ఇంటికి అదృష్టం , శ్రేయస్సును తెస్తుంది. ఈ లక్కీ వెదురు మొక్కకు నీళ్లు కూడా తక్కువగానే అవసరం అవుతాయి. మొక్కల పెరుగుదల బాగా ఉండాలంటే ప్రతి 3-4 రోజులకు ఒకసారి నీటిని మార్చాలి. ఇది ఆఫీసు డెస్క్, లివింగ్ రూమ్, బెడ్ రూమ్ అలంకరించడానికి చాలా మంచిది.

**తులసి మొక్క:**

హిందూ మతంలో తులసి మొక్క చాలా పవిత్ర మైనదిగా పరిగణించబడుతుంది. ఈ మొక్కను ఇంటి ఉత్తరం, ఈశాన్య లేదా తూర్పు దిశలో నాటి ప్రతిరోజూ పూజించడం మంచిది. మత విశ్వాసాల ప్రకారం, ఇంట్లో తులసి మొక్క ఉండటం వల్ల జీవితంలో ఆనందం, శాంతి పెరుగుతాయి. అంతే కాకుండా అనేక రకాల సమస్యలను దూరంగా ఉంటాము. తులసిని విష్ణువు, లక్ష్మీ దేవికి సంబంధించినదిగా భావిస్తారు. ఇంట్లో తులసి ఉండటం వల్ల అదృష్టం పెరుగుతుంది. అందుకే దీనిని శ్రీ తులసి అని పిలుస్తారు.

**మనీ ప్లాంట్ :**

ఇంట్లో మనీ ప్లాంట్ ఉండటం మంచిదని భావిస్తారు. దాని పేరుకు తగ్గట్టుగానే ప్లాంట్ డబ్బు సంబంధిత సమస్యలను తొలగిస్తుంది. ఈ మొక్క పెరిగే కొద్దీ, సంపద , గౌరవం కూడా పెరగడం ప్రారంభమవుతుంది. జ్యోతిష్యశాస్త్రంలో ఈ మొక్క భౌతిక సుఖాలకు అధిపతి అయిన శుక్ర గ్రహానికి సంబంధించింది.మనీ ప్లాంట్ ఇంట్లో అదృష్టాన్ని పెంచుతుంది. అంతే కాకుండా జీవితంలోకి కొత్త శక్తిని తెస్తుంది.

**తమలపాకు మొక్క:**

తమలపాకు మొక్కలు ఆరోగ్యం, శాంతి , శ్రేయస్సుకు దారితీస్తాయి. ఇంటికి అదృష్టాన్నిచ్చే ఈ మొక్కలు ప్రతికూల శక్తులను తొలగించి సానుకూలతను ఆకర్షిస్తాయి. ఈ మొక్కను ఇంట్లో ఎక్కడైనా పెంచుకోవచ్చు.ఈ మొక్కలు గాలి నుండి సాధారణ కాలుష్య కారకాలను తొలగించే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. అంతే కాకుండా ఇంట్లో తేమను కూడా మెరుగుపరుస్తాయి.

**స్నేక్ ప్లాంట్:**

'సంస్కృత మొక్క' అని కూడా పిలువబడే స్నేక్ ప్లాంట్. కత్తుల మాదిరిగా కనిపించే పొడవైన, నిటారుగా ఉండే ఆకులను ఈ మొక్క కలిగి ఉంటుంది. వాస్తు ప్రకారం ఈ మొక్క ఇంట్లో ఆనందం, శాంతి శ్రేయస్సును అందిస్తుంది. ఈ మొక్క ప్రతికూల శక్తిని దూరం చేసి సానుకూల శక్తిని ఆకర్షిస్తుంది. అంతే కాకుండా ఆర్థిక సమస్యలను తొలగించి ఇంటికి సంపదను తెస్తుంది.

## ఈ వారం కథ

# ఇంటిగుట్టు లంకకు చేటు



లబ్బీపేటలో  ఉన్న సుబ్బమ్మకి ఎనభై ఏళ్ళు. కొడుకు సుబ్బారావు దగ్గర ఉండేది. ఆమెకి వినబడదు, సరిగ్గా కనపడదు. తనలాగే అందరికీ వినబడదేమో అనుకుని గట్టిగా మాట్లాడేది.

ఓసారి సుబ్బారావు కుటుంబం గ్రామంతరం వెళ్ళారు. వీధిలోకి వెళ్లి ఎదురింటి వాళ్ళతో "మా కొడుకు, కోడలు, మనవలు ఊరికి వెళ్ళారు. మూడురోజుల వరకు రారు." అని వారు అడక్కుండానే గట్టిగా చెప్పింది. అదే సమయంలో అక్కడ ఉన్న కొంతమంది అపరిచిత వ్యక్తులు ఈ మాటలు విన్నారు. అర్ధరాత్రి దాటాక వచ్చి ఇల్లు మొత్తం దోచుకుపోయారు. కొడుకు, కోడలు వచ్చి లబోదిబోమన్నారు. "అమ్మా ఎంత పని చేసావే! ఇంటి గుట్టు లంకకి చేటు అంటే ఇదే! మేము ఇంట్లో లేము అన్న సంగతి ఊరందరికీ తెలిసేలా చెప్పావు అదే మనకొంప ముంచింది" అని తల్లి తెలివి తక్కువ తనానికి బాధపడ్డాడు.

"ఏవండీ మన ఇంట్లో దొంగతనానికీ లంకకు సంబంధం ఏమిటి?" అని అడిగింది భార్య.

"ఇంటి గుట్టు లంకకు చేటు" అనేది ఒక సామెత. రావణాసురుడి కుమారుడు మేఘనాథుడు (ఇంద్రజిత్తు). అతడు చాలా శక్తివంతుడు. అదృశ్యముగా వుండి యుద్ధం చేయగల నేర్పరి. యుద్ధంలో రావణాసు-రుడి కంటే గొప్పవాడు. ఇంద్రుడిని జయించాడు.

రామలక్ష్మణులను మూర్ఛ పోయేటట్లు చేశాడు. అటువంటి మేఘనాధుని సాధారణ యుద్ధంలో ఓడించడం చాలా కష్టం. దానికి తోడు నికుంభిలా హెూమము కూడా తలపెట్టాడు. అది కనుక నిర్విఘ్నంగా సాగితే ఇక అతనికి ఓటమే వుండదని గ్రహించిన పినతండ్రి విభీషణుడు మేఘనాథుని బలహీనతల గురించి, అతడు తలపెట్టిన హెూమం గురించి స్వయంగా లక్ష్మణుడికి చెప్పి అతని మరణానికి కారణమయ్యాడు.

అలాగే రావణుడి మరొక కుమారుడు అతికాయుని గురించి కూడ విభీషణుడు రాముడికి చెప్పాడు. తద్వారా అతికాయుడు లక్ష్మణుడి చేతిలో హతమయ్యాడు.

ఇంద్రజిత్తు మాయా సీతను తీసుకువచ్చి హనుమంతుని ముందు హతమార్చగా, దానిని విని రాముడు చాలా నిస్సహాయ స్థితికి లోనై, యుద్ధం మానివేసే పరిస్థితి వచ్చినపుడు కూడ విభీషణుడు ఇంద్రజిత్తు మాయను రామునికి తెలియజేసి తిరిగి రాముడిని ఉత్తేజ పరచాడు.

రామలక్ష్మణులు మూర్ఛితులై వున్నపుడు వానరులందరూ వారు మరణించినట్లు భావించి దుఃఖమునకు లోనైనపుడు విభీషణుడే వానరులకు ధైర్యము చెప్పి రాక్షసుల మాయలను కనిపెట్టునట్లు చేయగల మంత్రమును జపించాడు. 'మృత్యువు శ్రీరాముని ఎన్నడును దరిచేరదు' అని చెప్పి సుగ్రీవుని ఓదార్చాడు.  అంతేకాదు లంకా నగర రక్షణ వ్యవస్థ రహస్యాన్ని రామునికి చెప్పి రావణుని ఓటమికి  కారణమయ్యాడు.

విభీషణుడే కనుక లంక యొక్క, తన కుటుంబీకుల యొక్క గుట్టు బయటివారికి చెప్పకపోతే, లంకకు చేటు అయ్యేది కాదు. అప్పటి నుంచి "ఇంటి గుట్టు లంకకు చేటు" అనే సామెత వాడుకలోకి వచ్చింది." అని చెప్పాడు సుబ్బారావు."

**కాశీ విశ్వనాథం పట్రాయుడు**
**9494524445**

# వేసవిలో ఈ జాగ్రత్తలు పాటిస్తే చాలు..



చూస్తుండగానే వేసవి వచ్చేసింది.. మే రాకముందే రోజు రోజుకు టెంపరేచర్ పెరిగి ఎండలు మండిపోతున్నాయి. ఈ సమయంలో మనం ఎంత జాగ్రత్తగా ఉంటే అంత మంచిది. లేకపోతే.. ప్రాణాంతక వ్యాధులు దాడి చేసే ప్రమాదం ఉంది. సాధారణంగా వర్షాకాలం, చలికాలం లో వ్యాధులు ఎక్కువగా వస్తాయని అనుకుంటారు. కానీ, వేసవిలో కూడా కొన్ని వ్యాధులు ముప్పుతిప్పలు పెడతాయి. కనుక ముందు జాగ్రత పడితే ఎలాంటి సమస్యలు ఉండవు.

1. చాలా మంది వాటర్ తాగడంలో నిర్లక్ష్యం చేస్తారు. రోజుకి కనీసం 8-10 గ్లాసుల నీరు త్రాగండి. అలాగే మీ రోజువారీ ఆహారంలో కొబ్బరి నీరు, మజ్జిగ లేదా నిమ్మరసం చేర్చుకోండి. ఇలా చేయడం వల్ల వేసవిలో డి-హైడ్రేటెడ్ సమస్య బారిన పడకుండా ఉంటారు.□ హైడ్రేటెడ్□గా ఉంటారు. అన్నం తినంగానే మజ్జిగ తాగండి. సాయంత్రం మరో గ్లాస్ నిమ్మరసం తాగండి ఇలా చేయడం మూలంగా బాడీలో శక్తి పెరుగుతుంది.

2. మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల మధ్య బయట తిరగడం తగ్గించండి. అవసరమైతే తప్ప బయటకు రావద్దు. ఎందుకు ఈ సమయంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుంది. వడదెబ్బ తగిలితే ప్రాణాలతో బయటపడటం చాలా కష్టం..శరీరం అదుపు తప్పుతుంది. నిర్లక్ష్యం చేస్తే మూత్రపిండాలు, కాలేయం తదితర భాగాలు దెబ్బతిని ప్రాణం పోయే ప్రమాదం ఉంది. అందుకే ఒక వేల ఈ సమయంలో బయటకు వెళ్ళిన కూడా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, గ్లూకోజ్ వాటర్ దగ్గర ఉంచుకోండి. అవి అందుబాటులో లేకపోతే చక్కెర, ఉప్పు కలిపిన నీరు తాగండి. దీని వల్ల కూడా మంచి శక్తి అందుతుంది.

3. పిల్లలు, వృద్ధులు, క్రీడాకారులు, మద్యం అతిగా తాగే వాళ్ళు ఎక్కువగా వడదెబ్బకు గురవుతారు. అంతే కాదు శరీర ఉష్ణోగ్రత 104 డిగ్రీల కంటే ఎక్కువగా ఉన్నా,గుండె వేగంగా కొట్టుకోవడం,శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, చెమట పట్టకపోవడం, కాళ్లు చేతులు నొప్పులు, శరీరం తిమ్మిరి, వాంతులు, తలనొప్పి, స్పృహ కోల్పోవడం వంటివి వడదెబ్బ లక్షణాలు. వడదెబ్బ తగిలితే కనుక శరీరాన్ని తడిగుడ్డతో తుడిచి చల్లబరచాలి. నీళ్లు తాగించి, వెంటనే హాస్పిటల్కు తరలించాలి.

4. వేసుకునే దుస్తుల విషయంలో కూడా సమర్ లో జాగ్రత్తగా ఉండాలి. వదులుగా, లేత రంగు కాటన్ దుస్తులు ధరించండి. ఎల్లప్పుడూ బయట టోపీ, స్కార్ఫ్ లేదా గొడుగును తీసుకెళ్లండి. డార్క్ కలర్ బట్టలు వేడిని త్వరగా గ్రహిస్తాయి.చెమట ఎక్కువగా పడుతుంది. దీంతో ఒంట్లో నీరు శాతం తగ్గి కళ్లు తిరుగుతాయి. కనుక తెలికపాటి కాటన్ డ్రెస్ లు ప్రిఫర్ చేయండి.

5. ఇక ఎండాకాలంలో %ూాజ% ని నాన్-ఏసీ పరివర్తన చూసుకోండి. ఎందుకంటే అధికంగా చల్లదనంలో ఉండి ఉండి, ఒకేసారి ఎండలోకి వెళితే శరీరం తట్టుకోవడం కష్టం. అందుకే బయటకు అడుగు పెట్టే ముందు, మీ శరీరం అలవాటు పడేలా తక్కువ ఎయిర్ కండిషన్డ్ వాతావరణంలో కొన్ని నిమిషాలు గడపండి. దీంతో ఎండలో బయటకు వెళ్ళినప్పుడు కాస్త ఉపశమనం లభిస్తుంది. కూలర్కి ఎంత ధూరం అంటే అంత మంచిదని నిపుణులు పేర్కొంటున్నారు. ఎందుకంటే కులర్తో ఎక్కువగా లెన్స్ ప్రాబ్లంమ్స్ వస్తున్నాయి. పిల్లలు పెద్దలు కులర్కి ధూరంగా ఉండాలి.

6. ఇక పండ్ల విషయంలో పుచ్చకాయ, కర్బుజా, కీరదోస వంటి నీటి సాంద్రత ఎక్కువ ఉన్న పండ్లు తీసుకోండి. కారం, ఆయిల్ ఫుడ్స్, ఫాస్ట్ ఫుడ్స్కి దూరంగా ఉండాలి. అలాగే అధిక భోజనం కూడా మానుకోండి. అపరిశుభ్ర ఆహారం, నీరు తీసుకోవడం వల్ల ఈ సమస్య వస్తుంది. ఇంట్లో కూడా పరిశు భ్రత పాటించండి. అపరిశుభ్రత గా ఉండటం వల్ల టైఫాయిడ్ మాత్రమే కాదు, అతిసారా కూడా సోకుతుంది. వేసవిలో విరేచనాలు వస్తున్నట్లయితే తప్పకుండా వైద్యులను సంప్రదించండి. అలాగే, వేసవిలో కామెర్లతో కూడా జాగ్రత్తగా ఉండాలి.



# క్షీణిస్తున్న భూసారం- క్షోబిస్తున్న భూమాత

**మనిషి అభివృద్ధి పేరిట ప్రకృతిని మితిమీరి వినియోగం చేస్తున్న కొద్దీ భూమి సహజ స్వరూపం మారిపోతోంది, వ్యవసాయానికి కీలకమైన భూసారం రోజురోజుకూ తగ్గిపోతోంది, ఒకప్పుడు ఎంతో సారవంతంగా, అన్నీ రకాల పంటలు పండించేందుకు వీలుగా ఉండే భూమి ఇప్పుడు నిస్సారంగా, పోషకాల లోపంతో తన సహజత్వాన్ని కోల్పోతుంది.**

మన పూర్వీకులు ఎటువంటి ఎరువులు , పురుగులు మందులు వాడకుండానే అన్నీ రకాల పంటలను భూమిలోని సహజ పోషకాలు, సూక్ష్మ జీవుల సహాయంతోనే పండించే వారు, అలాంటి వారు ఎటువంటి అనారోగ్య సమస్యలు లేకుండా చాలా సంవత్సరాల పాటు సంతోషకరమైన జీవితాన్నీ గడిపేవారు, కానీ పెరుగుతున్న జనాభాకు తగినంత ఆహార లభ్యత కొరకు హరిత విప్లవం తరువాత , హైబ్రిడ్ వంగడాలు రావడం విరివిగా రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకం పెరగడం వలన నేల ఆరోగ్య స్థితి పూర్తిగా దెబ్బతిన్నది, అలాగే నానాటికి సాగు విధానాలు పూర్తీగా మారిపోయి భూమిని నిస్సారంగా మారుస్తున్నాయి .

**భూసారం అంటే ఏమిటి? అది ఎందుకు ముఖ్యం..?**

భూసారం అనేది మట్టిలో ఉండే పోషకాలు, ఖనిజ పదార్థాలు, సూక్ష్మజీవుల సమతుల్య సమూహం. ఇవి పంటల పెరుగుదలకు, భూమి జీవశక్తిని నిలిపి ఉంచేందుకు కీలకం. మట్టిలో నత్రజని (%చీ%), భాస్వరము (%ూ%), పొటాషియం (%ఖ%), సేంద్రీయ పదార్థాలు, సూక్ష్మజీవులు ఉండటం వల్లనే పంటలు ఆరోగ్యంగా వుండడం అధిక దిగుబడులు సాధించడం జరుగుతోంది.

భూమి సారం కోల్పోతే, పంటల పెరుగుదల మందగిస్తుంది, భవిష్యత్తులో ఆహార సంక్షోభం, పర్యావరణ అసమతుల్యత ఏర్పడే ప్రమాదం ఉంది.

**భూసారం క్షీణించడానికి గల ప్రధాన కారణాలు:**

**✓వ్యవసాయ పారిశ్రామికీకరణ :**

వ్యవసాయంలో యాంత్రికరణ, పారిశ్రామికీకరణ ప్రారంభించినప్పటి నుండి, ప్రపంచమంతటా నేలలోని సేంద్రీయ పదార్థం గణనీయంగా తగ్గింది. ఏ నేల అయినా వ్యవసాయానికి పనికొచ్చేదిగా ఉండాలంటే, అందులో కనీసం 3 నుండి 6% వరకు సేంద్రీయ పదార్థం ఉండాలి, కానీ ప్రపంచంలోని అనేక ప్రాంతాలలో, ఇది 1% కంటే తక్కువగా ఉంది. భారతదేశంలోని 62% మట్టిలో సేంద్రీయ పదార్థం 0.5% కంటే తక్కువగా ఉంది. ఇది ఇలా ఎందుకు జరిగింది? మనం ఒక టన్ను పంట పండించాము అంటే, దానర్థం మనం నేల పైపొరలోని ఒక టన్ను మట్టిని తీసేశాము అని. మరి దాన్ని తిరిగి బర్తీ చేయడం ఎలా? పంట భూముల్లో జంతువులు, చెట్లు ఉన్నప్పుడు సహజంగానే అది తిరిగి  భర్తీ అయ్యేది, ఎందుకంటే సేంద్రీయ సారాన్ని మట్టిలోకి తిరిగి చేర్చే ఏకైక మార్గం, చెట్ల నుండి వచ్చే పచ్చని చెత్త ఇంకా జంతువుల వ్యర్థాలు.

**✓అధిక రసాయనిక ఎరువుల వినియోగం:**

విరివిగా యూరియా, డీఏపీ, పొటాష్ వంటి రసాయన ఎరువుల వినియోగం వల్ల మట్టిలో సహజ పోషక విలువలు తగ్గిపోతాయి,దీర్ఘకాలంలో సూక్ష్మజీవులు నశించి, భూసారం క్షీణతకు లోనవుతుంది, అలాగే మితిమీరిన పురుగు మందులు, కలుపు మందుల వాడడం కూడా భూమిలోనే సూక్ష్మ జీవుల నాశనాకి కారణం అవుతుంది, ఇది జీవుల ఆరోగ్యంపై కూడా తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది.

**✓అతిగా సాగు చేయడం %డ% పంట మార్పిడి చేయక పోవడం:**

భూమికి విశ్రాంతి లేకపోవడం, నిరంతరం సాగుచేయడం, ఒకటే రకం పంటను ఎక్కవ కాలం పాటు సాగుచేయడం వల్ల భూమిలొ పోషక విలువలు తగ్గడం, సూక్ష్మ జీవులు నశించడం వంటివి జరిగి భూసారం పూర్తిగా క్షీణించడం జరుగుతోంది.

**✓అటవీ వినాశనం:**

అడవులు మట్టిని కాపాడే సహజ రక్షక ప్రాకృతిక వ్యవస్థల అడవులను నరికివేయడం వల్ల భూమి పై పొరల క్షీణత (సాయిల్ ఈరోషన్) పెరిగి, వరదల సమయంలో భూమి కోతకు గురి అయి సహజ పోషకాలను భూమి కోల్పోతుంది.

**(మిగతా 8వ పేజీలో)**





7వపేజీ తరువాయి)

**✓నీటి కొరత – అధిక నీటి వినియోగం:**

పొదుపుగా నీటిని వాడకపోతే, భూమి తేమ కోల్పోయి పీచుబారిపోతుంది, భూగర్భజలాలు తగ్గిపోతే పంటల పెరుగుదలపై తీవ్ర ప్రభావం పడుతుంది.

**✓పరిశ్రమల కాలుష్యం:**

రసాయనాలతో కలుషితమైన వ్యర్థాలు భూమిలో చేరడం వల్ల పండ్లలో, కూరగాయల్లో విషతత్వం పెరుగుతుంది,ఇది భూమిని సారరహితంగా, విషపూరితంగా మార్చేస్తుంది.

**భూసారం తగ్గడం వల్ల కలిగే దుష్ఫలితాలు :**

**✓పంటల దిగుబడి తగ్గిపోవడం:**

భూమి లో సారం తగ్గితే, పంటలు ఎదుగుదల ఆశించినంతగా వుండదు, దిగుబడులు తగ్గుతాయి,దీని వల్ల ఆహార సంక్షోభం ఏర్పడే అవకాశం ఉంది.

**✓మానవ ఆరోగ్యంపై– జీవుల మనుగడ పై ప్రభావం:**

భారతదేశంలో పండించే కూరగాయల్లో పోషక విలువలు గత 25సంబీ లలో 30%పడిపోయాయి, ప్రపంచంలో చాలా చోట్ల వైద్యాలు మాంసాహారం నుంచి శాకాహారం వైపు మళ్లిస్తుంటే మన దేశంలో మాత్రం చాలా మంది శాకాహారం నుంచి మాంసాహారం వైపు ప్రోత్సహిస్తున్నారు దానికి కారణం, పంటల ద్వారా లభించే ఆహార పదార్థాలలో పోషకాలు లోపించడం, తద్వారా మనం తీసుకునే ఆహారంలో పోషక విలువలు వుండక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తాయి, దీని ప్రభావంగా పోషకాహార లోపం, రక్తహీనత, రోగనిరోధక శక్తి తగ్గిపోవడం వంటివి జరుగుతాయి, 3సంబీ కంటే తక్కువ వయస్సు వున్న భారతీయ పిల్లల్లో 70%మంది రక్త హీనతతో ఉన్నారంటే పరిస్థితి ఎలా వుందో అర్థం చేసుకోవచ్చు ..మట్టిలో జీవ ద్రవ్య పదార్థం గత 50ఏళ్లలో 80% తగ్గింది ఇది ఇలాగే కొనసాగితే ఈ శతాబ్దం చివరికల్లా భూమి పొరపై 80%పురుగుల, కీటకాలు నశించిపోతాయి , భూమిపై పురుగుల, సూక్ష్మజీవులు, కీటకాలు నశించన మరుక్షణం మనిషి మనుగడ కూడా ప్రశ్నార్థకంగా మారుతోంది ,భూమి మీద 80% జీవులు భూమిపై 39అంగుళాల మట్టిపై మాత్రమే జీవిస్తాయి ఇది భూమి మీద ఉన్న మట్టి సగటు లోతు, మట్టిలో సారం తగ్గేకొద్ది క్షిణత భయంకరంగా వుంటుంది

**✓పర్యావరణ అసమతుల్యత**

భూమి పోషకాలను కోల్పోతే, పొలాలు , చెట్లు ఎండిపోతాయి, భూమిపై పచ్చదనం క్షీణిస్తుంది,జీవ వైవిధ్యం దెబ్బతింటుంది ఫలితంగా వాతావరణ మార్పులు వేగంగా జరిగి పర్యావరణ అసమతుల్యతలు ఏర్పడతాయి

**✓జీవ వైవిధ్యం నష్టం:**

భూమిలో ఉండే సూక్ష్మజీవులు, పురుగులు, కీటకాలు సమతుల్యత కోల్పోతాయి,ఇది వ్యవసాయ భవిష్యత్తుపై ప్రభావం చూపిస్తుంది.

**✓ వరదలు, కరువులు వంటి వాటికి దారి తీస్తుంది:**

ఎక్కడైనా విపరీతమే మైన వరదలు సంభవించినప్పుడు మూడు నెలలు తిరగక ముందే అక్కడ కరువు వస్తుంది , వర్షపు నీరే నీటికి ఆధారం, చెరువులు, కాల్వలు, నదులు, మొదలైనవి నీటి గమ్యస్థానాలే కానీ నీటిని సృష్టించేవి కావు వర్షాలు పడినప్పుడు నీరు భూమి కింది పొరలలో చేరి భూగర్భ జలాలు పెంచే విధంగా వుండాలి కానీ భూమి పొరల్లో సారం లేక పూడిక వలన నీరు నేల పైనే ప్రవహించి వాటి గమ్య స్థానాలకు చేరుతుంది, నేలపై వున్న సారవంతమైనమట్టి అంతా కొట్టుకుపోయి నదులు, సముద్రాలలో చేరుతుంది, భూములు మైదానాలలా మారుతున్నాయి ,పోషకాలు లేని భూమి నీటిని నిల్వ ఉంచలేకపోతుంది,దీని వల్ల నీటి కొరత మరింత తీవ్రమవుతుంది.

**భూసారాన్ని పెంచే కొన్ని మార్గాలు:**

**✓ సేంద్రియ వ్యవసాయం :**

రసాయనాలను తగ్గించి జీవన ఎరువులు(ట్రైకోడర్మ, మైకో రైజా, సుడోమోనాస్, అజటొబాక్టర్ వంటివి) సేంద్రీయ ఎరువులు, పచ్చి రొట్టె ఎరువులు(గోమూత్రం, కంపోస్ట్, వర్మీ కంపోస్ట్, పిల్లిపేసర, జనుము వంటివీ) వాడడం ద్వారా భూమిలో సూక్ష్మజీవులు పెరిగి, సేంద్రీయ పదార్థం వృద్ధి చెంది భూమి సారవంతమవుతుంది. రసాయన ఎరువులు, పురుగుమందుల మందులవాడకాన్ని తగ్గించి సహజ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం ద్వారానే నేలను సారవంతంగా మార్చగలమము .

**✓పంట మార్పిడి విధానాలు**

పంటల మార్పిడి (క్రాప్ రొటేషన్) ద్వారా భూమిలో ఒకే రకమైన పంటను ఏళ్ల తరబడి సాగు చేయకుండా పంటల మార్పిడి ద్వారా వివిధ పంటలను సాగుచేయడం వలన నేలలో పోషక విలువలు పెరుగుతాయి , సూక్ష్మ జీవులు వృద్ధి చెందుతాయి, నేల ద్వార సంక్రమించే రోగాలు, చీడ పీడల ప్రబావం తగ్గుతుంది అలాగె క్రాప్ హాలిడేస్ కూడా , భూసారం పునరుద్ధరణకు సహాయపడుతుంది..

**✓అటవీ ప్రాంతాలను పరిరక్షించడం:**

చెట్ల పెంపకాన్ని ప్రోత్సహించడం ద్వారా భూసారం నిల్వ ఉంచవచ్చు,మట్టి క్షీణతను అడ్డుకోవడం ద్వారా పర్యావరణాన్ని రక్షించవచ్చు.

**✓నీటి సద్వినియోగం:**

డ్రిప్ ఇరిగేషన్, మైక్రో ఇరిగేషన్ ద్వారా నీటి వినియోగాన్ని సమతుల్యం చేయాలి, భూమిలో తేమను కాపాడేందుకు ముల్చింగ్ విధానం ఉపయోగించాలి.

**✓వ్యవసాయ విధానాలను పునరుద్ధరించాలి:**

ప్రభుత్వాలు,రైతు సంఘాలు, శాస్త్రవేత్తలు కలిసికట్టుగా భూసార సంరక్షణ విధానాలు రూపొందించాలి. భూసార పరీక్షలపై రైతులకు అవగాహన కల్పించి , అవసరమైన మోతాదులోనే ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించడం ద్వారా భూ సారన్ని కాపాడవచ్చు . పెరుగుతున్న జనాభాకు సరిపడ ఆహార ఉత్పత్తి జరగాలంటే వున్న భూమినే సారవంతంగా మార్చి వినియోగించాలి.మట్టిలో సూక్ష్మ జీవుల మనుగడ వుంటేనే భూమి సజీవంగా వుంటుందనే విషయాన్ని అందరూ గ్రహించి భూసారాన్ని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సారం లేని నిర్జీవమైన భూమి భవిష్యత్తు తరాల ఉనికిని ప్రశ్నార్థకం చేస్తోంది భూమి అనేది సమస్త కోటికి జీవనాధారం,కానీ భూమి నిస్సారం అవుతున్నా కొద్దీ మన భవిష్యత్తు ప్రమాదంలో పడుతోంది. భూమిలో సారం లేకపోతే ఆహారం లేదు, ఆరోగ్యం లేదు చివరికి జీవితమే లేదు. కాబట్టి, ఇప్పుడే అందరం భూసార సంరక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.. అన్నిటికీ జీవనాధారం భూమి, ఆరోగ్యకరమైన , సారవంతమైన భూమిని భావి తరాలకు అందిస్తేనే అందమైన ,ఆరోగ్యకరమైన భారతాన్ని నిర్మించుకోగలగుతాం లేదంటే భవిష్యత్తు చాలా భయంకరంగా ఉంటుంది మట్టిలో జీవం వుంటేనే మనిషికి జీవితం ఉంటుంది 'భూమిలో సారం ఉంటేనే సమస్త జీవరాశికి మనుగడ ఉంటుంది.



**జి.అజయ్ కుమార్**
**వ్యవసాయ నిపుణులు.**



# ఎన్ఏబి షో స్పోర్ట్స్ సమ్మిట్ - 2025



మీడియా మరియు వినోద పరిశ్రమకు ప్రధానమైన గ్లోబల్ ఈవెంట్ అయిన NAB షో,. 2025 NAB షో, ఏప్రిల్ 5-9, 2025 (ఏప్రిల్ 6-9 తేదీలలో ప్రదర్శించబడుతుంది.నేషనల్ అసోసియేషన్ ఆఫ్ బ్రాడ్‌కాస్టర్స్ అనేది అమెరికా ప్రసారకర్తలకు ప్రధాన న్యాయవాద సంఘం. శాసన, నియంత్రణ మరియు ప్రజా వ్యవహారాలలో రేడియో మరియు టెలివిజన్ ప్రయోజనాలను NAB ప్రోత్సహిస్తుంది. న్యాయ వాదం, విద్య మరియు ఆవిష్కరణల ద్వారా, NAB ప్రసారకులు తమ కమ్యూనిటీలకు ఉత్తమంగా సేవ చేయడానికి, వారి వ్యాపారాలను బలో పేతం చేయడానికి మరియు డిజిటల్ యుగంలో కొత్త అవకాశాలను చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది.

లాస్ వేగాస్ నగరం అమెరికాలోని నెవాడా రాష్ట్రంలోని అత్యధిక జనసాంద్రత కలిగిన నగరం. ఈ నగరంలోని అంతర్జాతీయ ప్రమా ణాలు కలిగిన వసతిగృహాలు ప్రపంచ ప్రసిద్ది కలిగి ఉన్నాయి. ఈ నగరం జూదగృహాలకు, అనేక ఇతర విలాసాలకు పేరొందిన ఆకర్షణీ య నగరం. వినోదాలకు, షాపింగ్, విలాసాలకు ఈ నగరం మిక్కిలి ప్రసిద్ది. ఈ నగరం వినోదాలకు అంతర్జాతీయ కేంద్రం. వసతిగృహాలు కలిగిన బృహత్తర జూదగృహాలు తదనుగుణ ఇతర వినోదాలు ఈ నగర ఆకర్షణీయ అంశాలు

NAB షో అనేది ప్రపంచ దార్శనికులు మరియు కథకులకు కేంద్రంగా ఉంది - కంటెంట్ సృష్టి, పంపిణీ మరియు డబ్బు ఆర్జన కోసం ప్రేరణ, సాధనాలు మరియు సాంకేతికతను ఏకం చేస్తుంది.) ఆకర్షణీయమైన ప్రోగ్రామింగ్ లైనప్, ప్రముఖ బ్రాండ్‌లు ప్రత్యేక ప్రదర్శనలు ఉంటాయి. బిజినెస్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ ట్రాక్ ,మీడియా డీల్‌మేకింగ్, కంటెంట్ బండిల్స్, కొత్త ప్రకటనల నమూనాలు, ఉత్పత్తి స్థితి, హాలీవుడ్ మరియు సృష్టికర్త ఆర్థిక వ్యవస్థ యొక్క ఖండన మరియు ఉద్భవిస్తున్న వినియోగ దారు మరియు ప్రేక్షకుల ధోరణులు వంటి కీలక అంశాలపై కార్యాచ రణ అంతర్దృష్టులు మరియు నిపుణుల దృక్పథాలను అందిస్తుంది. సంభాషణలు నిపుణులు ఈ రంగంపై వారి అవగాహనను మరింతగా పెంచుకోవడానికి, వారి నైపుణ్యాలను మెరుగుపరచుకోవడానికి మరియు కీలక పరిశ్రమ ఆటగాళ్లను కలవడానికి శక్తినిస్తాయి. ది ఆంక్లర్ యొక్క నైపుణ్యంతో, ఈ రెండు రోజుల కార్యక్రమంలో మీడియా మరియు వినోదంలో ప్రముఖ ఎగ్జిక్యూటివ్‌ల నుండి 10 సెషన్‌లు మరియు




ప్రెజెంటేషన్‌లు ఉంటాయి, ఎగ్జిబిట్స్ పాస్‌తో హాజరైన వారందరికీ అందుబాటులో ఉంటుంది.

ప్రపంచ విస్తరణ మరియు ప్రతిభ అభివృద్ధి నుండి వినూత్న కథ చెప్పడం మరియు కొత్త టెక్నాలజీల ఏకీకరణ వరకు. ది ఆంక్లర్ నుండి హాలీవుడ్ మరియు మీడియా వార్తాలేఖ ది వేకప్ రచయిత మరియు ది ఆంక్లర్ పాడ్‌కాస్ట్ యొక్క హోస్ట్ అయిన సీన్ మెక్‌నల్టీ, NAB షోలో WWE నాయకత్వంతో ఈ ప్రత్యేక సంభాషణను మోడరేట్ చేస్తారు, వారు తదుపరి తరం క్రీడా వినోదం కోసం వారి దృష్టిని చర్చిస్తారు.

2025 NAB షోలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఒక చోదక శక్తిగా ఉంది, ఇది కంటెంట్ సృష్టి, పంపిణీ, డబ్బు ఆర్జన మరియు ప్రేక్షకుల నిశ్చితార్థం యొక్క భవిష్యత్తును రూపొందిస్తుంది

NAB Show StartUP AI show NAB షో యొక్క అంకితమైన స్టార్టప్ హబ్ అయిన PropelMe, ప్రసారం, మీడియా మరియు వినోద పరిశ్రమను మార్చడానికి AI ని ఉపయోగించుకునే కంపెనీలను ప్రదర్శిస్తోంది.




FBRC.aiతో వ్యూహాత్మక భాగస్వామ్యం ద్వారా, కథ చెప్పడం మరియు ఉత్పత్తిని పునర్నిర్వచించే తదుపరి తరం AI-ఆధారిత సాంకేతికతలను PropelME ప్రదర్శిస్తుంది. FBRC.ai తదుపరి తరం AI-ఆధారిత ఉత్పత్తి సాధనాలను హైలైట్ చేసే వినూత్న పరిష్కారాలు మరియు లీనమయ్యే ప్రోగ్రామింగ్‌ను క్యూరేట్ చేస్తుంది. OpenAI, Runway, Luma మరియు ElevenLabs వంటి అగ్ర AI స్టార్టప్‌లతో సహకరించడంలో లోతైన నైపుణ్యంతో, FBRC.ai ఉద్భవిస్తున్న ఆవిష్కర్తలను పారామౌంట్, AWS మరియు Verizon వంటి పరిశ్రమ నాయకులతో అనుసంధానిస్తుంది, కంటెంట్ సృష్టి యొక్క భవిష్యత్తును రూపొందిస్తుంది.

ఈ సంవత్సరం కొత్తగా, స్టార్టప్ షోకేస్, బ్రాండ్‌లు తమ ఆవిష్కరణలు విస్తృత కంటెంట్ పర్యావరణ వ్యవస్థలో ఎలా సరిపోతాయో వేగవంతమైన ప్రదర్శనలను అందించడానికి వేదికను తీసుకునే కొత్త వర్గం. అభివృద్ధి చెందుతున్న పరిష్కారాలు ఉత్పత్తి, పంపిణీ మరియు ప్రేక్షకుల నిశ్చితార్థాన్ని ఎలా మారుస్తాయో హాజరైనవారు కనుగొంటారు. విస్తృత సంభాషణ కోసం ఫైర్‌సైడ్ చాట్‌లో పాల్గొనడానికి ప్రేక్షకుల సభ్యులు అత్యంత ఆశాజనకమైన స్టార్టప్‌ను ఎంచుకుంటారు

AI ట్రాక్‌తో హైబ్రిడ్ ప్రొడక్షన్ AI ఆన్-సెట్ ప్రొడక్షన్ నుండి పోస్ట్-ప్రొడక్షన్ వరకు వర్క్‌ఫ్లోలను ఎలా క్రమబద్ధీకరిస్తుందో పరిశీలిస్తుంది. ఎవాల్వింగ్ కన్స్యూమర్ ఎక్స్‌పీరియన్స్ ట్రాక్ పంపిణీ, వ్యక్తిగతీకరణ మరియు కథ చెప్పడాన్ని మెరుగుపరచడానికి కొత్త %ూ×%-ఆధారిత పద్ధతులపై దృష్టి పెడుతుంది.

NAB Show Sports Summit

ఏప్రిల్ 6-8 మూడు రోజుల కార్యక్రమం AWS, IMAX, NFL మరియు Microsoft వంటి కీలక ఆటగాళ్లతో క్రీడలు, మీడియా మరియు సాంకేతికత యొక్క వేగంగా అభివృద్ధి చెందుతున్న విభజనను అన్వేషిస్తుంది. ప్రత్యక్ష క్రీడలు స్ట్రీమింగ్, టీవీ, రేడియో మరియు సోషల్ మీడియాలో ఆవిష్కరణ, నిశ్చితార్థం మరియు భారీ రియల్-టైమ్ ప్రేక్షకులను నడిపిస్తున్నాయి.

మీడియా కంపెనీలు కొత్త డెలివరీ పద్ధతులు, లీనమయ్యే అభిమానుల అనుభవాలు మరియు పరిశ్రమను పునర్నిర్మించడానికి మీడియా హక్కులను అభివృద్ధి చేస్తున్నాయి.

రియల్-టైమ్ అనలిటిక్స్ మరియు లీనమయ్యే అభిమానుల అనుభవాలు వంటి అత్యాధునిక సాంకేతికతలు కంటెంట్ డెలివరీని ఎలా పునర్నిర్వచించాయో చూపిస్తుంది. అదనంగా, అథ్లెట్ యాజమాన్యంలోని మీడియా వెంచర్ల పెరుగుదల మరియు NCAA NIL నియమం వంటి పరివర్తనాత్మక మార్పులు కొత్త లైసెన్సింగ్ అవకాశాలను సృష్టిస్తున్నాయి మరియు మీడియా హక్కుల ప్రకృతి దృశ్యాన్ని తిరిగి రూపొందిస్తున్నాయి.

స్పోర్ట్స్ సమ్మిట్‌లో షో ఫ్లోర్ సెషన్‌లు మరియు లాభదాయకమైన స్పోర్ట్స్ రంగాన్ని పరిశీలించే ప్రత్యేకమైన చెల్లింపు సమావేశం ఉన్నాయి, ఇక్కడ వార్షిక %ఖా% క్రీడా హక్కుల ఆదాయాలు 2024లో $29.54 బిలియన్ల నుండి 2027 నాటికి $34.72 బిలియన్లకు పెరుగుతాయని %ాఢూ% గ్లోబల్ మార్కెట్ ఇంటెలిజెన్స్ అంచనా వేసింది.

ప్రతి సంవత్సరం, ఈ కార్యక్రమం వ్యూహాత్మక సంబంధాల ద్వారా దాదాపు %వి%17 బిలియన్ల వ్యాపారాన్ని సులభతరం చేస్తుంది. నెట్‌వర్క్ ఎగ్జిక్యూటివ్‌లు, మార్కెటర్లు, ఆర్థిక విశ్లేషకులు, ప్రభుత్వ అధి కారులు, విద్యావేత్తలు, వ్యాపార యజమానులు మరియు ప్రోగ్రామిం గ్ నాయకులతో సహా దాదాపు 12,000 మంది సి-స్థాయి హాజరైన వారితో - మార్కెట్‌ప్లేస్ కంటెంట్ సృష్టి, పంపిణీ మరియు డబ్బు ఆర్జనను నడిపించే కీలక నిర్ణయాధికారులను ఆకర్షిస్తుంది.

స్టార్టప్‌ల నుండి పరిశ్రమ-ప్రముఖ పరిష్కార ప్రదాతల వరకు, NAB షోలో ఉత్పత్తి ఆవిష్కరణ అసమానమైనది, 160 కంటే ఎక్కువ దేశాల నుండి ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులకు లీనమయ్యే మరియు వ్యక్తిగతీకరించిన అనుభవాల ద్వారా కథ చెప్పడంలో మార్పు తెస్తుంది. వ్యాపార, సృజనాత్మక మరియు సాంకేతిక నిపుణులకు ప్రధాన గమ్యస్థానంగా, %చీూది% షో సంచలనాత్మక సాంకేతికతలను అన్వేషించడానికి మరియు మీడియా భవిష్యత్తును రూపొందించడానికి ఒక డైనమిక్ వేదికగా పనిచేస్తుంది.

**Dr.Vijaya Kumar Vasireddy**
**9848647456**

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గానీ పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# సినిమా రివ్యూ

ఆది పినిశెట్టి చాలా ఏళ్ళ తర్వాత సోలో హీరోగా 'శబ్దం' అనే హర్రర్ థ్రిల్లర్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఆది పినిశెట్టి హిట్ మూవీస్ లో ఒకటైన హర్రర్ థ్రిల్లర్ 'వైశాలి' దర్శకుడు అరివాలగన్ దర్శకత్వంలో 'శబ్దం' తెరకెక్కడం,థమన్ మ్యూజిక్ ని అందించడంతో 'శబ్దం 'పై అందరిలో ఆసక్తి నెలకొని ఉంది.మరి మూవీ ఎలా ఉందో చూద్దాం.

**కథ :** వ్యూమ (ఆది) చనిపోయిన మనుషుల యొక్క ఆత్మలతో,అవి చేసే శబ్ద తరంగాల ద్వారా మాట్లాడి,వాటి కోరికని నెరవేర్చే ఘోస్ట్ ఇన్విస్టిగేటర్ గా వర్క్ చేస్తుంటాడు.అంతు పట్టని మరణాలకి 'ఘోస్ట్' కారణం అని నిర్ధారించుకున్న తర్వాతే వ్యూమ రంగంలోకి దిగుతాడు.ఈ క్రమంలోనే ఒక మెడికల్ కాలేజీ లో ముగ్గురు స్టూడెంట్స్ చనిపోతే,వాళ్ళని ఘోస్ట్ చంపిందని తెలుసుకొని కేసుని ప్రారంభిస్తాడు.అదే కాలేజీ లో టీచర్ అండ్ స్టూడెంట్ అవంతిక(లక్ష్మి మీనన్) బిహేవియర్ పై వ్యూమకి అనుమానం వస్తుంది.అవంతిక బిహేవియర్ కూడా అందుకు తగ్గట్టుగానే ఉంటుంది.ముప్పై ఐదేళ్ల క్రితం డాక్టర్ గా పని చేసే దయానా( సిమ్రాన్) ఒక చర్చిని నెలకొల్పి పుట్టుకతోనే వికలాంగులైన పిల్లలకి సంగీతం నుంచి వచ్చే 'శబ్ద తరంగాల' ద్వారా వాళ్ళని మాములు మనుషుల్ని చేయవచ్చని నమ్ముతుంది.ఆ దిశగా తన ప్రయత్నాలు ప్రారంభిస్తుంది.నాన్సీ డానియల్ (లైలా) మెడికల్ కాలేజీ లోనే ఒక ప్రొఫెసర్. గబ్బిలాలు చేసే శబ్ద తరంగాల ద్వారా సరికొత్త బ్లాక్ మ్యాజిక్ ని కనిపెట్టాలని, అందుకు తగట్టుగా కొన్ని ప్రయోగాలు చేస్తుంది.నాన్సీ ఎవరి పై ఆ ప్రయోగాలు చేసింది? వాటివల్ల చనిపోయిన వారి కథ ఏంటి? వ్యూమ, దయానా,నాన్సీ ఈ ముగ్గురి శబ్దాల వెనుక ఉన్న మిస్టరీ ఏంటి? అవంతిక కథ ఏంటి? వ్యూమ ఎందుకు ఈ వృత్తిని ఎంచుకున్నాడు? ముగ్గురు మెడికల్ స్టూడెంట్స్ ని ఘోస్ట్ ఎందుకు చంపింది? 34 ఏళ్ళ క్రితం జరిగిన దయానా కథ ఏంటి? వికలాంగులైన పిల్లలు ఏమైపోయారు? వ్యూమ సాల్వ్ చేసిన పాయింట్ ఏంటనేదే ఈ చిత్ర కథ



**ఎనాలసిస్ :** ఇలాంటి హర్రర్ నేపథ్యంలో తెరకెక్కిన కథలు చాలానే వచ్చినప్పటికీ,ఇందులో ఎంచుకున్న 'శబ్దం' అనే పాయింట్ చాలా కొత్తగా ఉంది.పైగా ఈ కథకి మెయిన్ పాయింట్ గా నిలిచిన మూడు నేపధ్యాలకి శబ్దాన్నిఎంచుకోవడం కూడా బాగుంది.కానీ దర్శకుడు ఈ విషయాన్నీ స్క్రీన్ మీద చెప్పడంలో రచయితగా ఫెయిల్ అయ్యాడేమో అనిపిస్తుంది. కాలేజీలో ముగ్గురు మెడికల్ స్టూడెంట్ చనిపోవడంతో వ్యూమ రావడం,వాళ్ళని చంపింది ఘోస్ట్ అని తెలుసుకోవడం, తన దగ్గరున్న పరికరాల ద్వారా వాటితో మాట్లాడాలని చూడటం,ఈ విధంగా వాటికి సంబంధించిన సీన్స్ తోనే ఫస్ట్ హాఫ్ మొత్తం నడిచింది.అలా కాకుండా ఈ కథకి మెయిన్ పిల్లర్స్ అయిన ముగ్గురు వ్యక్తుల చిన్ననాటి జీవితం నుంచి కథని చెప్పాల్సింది.ఆ విధంగా చెప్పి ఉంటే ఫస్ట్ హాఫ్ కి కావాల్సినంత స్టఫ్ దొరికేది.ఆ విధంగా కాకుండా గతంలో చాలా హర్రర్ సినిమాల మాదిరిగానే సీన్స్ ఉండటంతో, మూవీలో ఏముంది అని ప్రేక్షకుడు అనుకునేలా సాగింది. కనీసం 'వ్యూమ' ఎంచుకున్న శబ్ద తరంగాల ద్వారా ఆత్మలతో మాట్లాడటం అనే పాయింట్ ఎక్కడ పుట్టిందో,దాని ద్వారా గతంలో జరిగిన కొన్ని సన్నివేశాలైన చెప్పుండాల్సింది.ఎట్ లీస్ట్ కాలేజీ నేపథ్యంలో ఒక లవ్ స్టోరీ ని యాడ్ చేసుకొని ఉన్నా కూడా ప్రేక్షకుడికి కొంచం రిలీఫ్ ఉండేది.ఎంటర్ టైన్ మెంట్ ని మిక్స్ చేసే అవకాశం ఉన్నా కూడా ఆ దిశగా ఆలోచించలేదు.ఇంటర్వెల్ ట్విస్ట్ ని కూడా ప్రేక్షకుడు ముందుగానే ఊహిస్తాడు.ఇక సెకండ్ హాఫ్ విషయానికి వస్తే చాలా గ్రిప్పింగ్ గా సాగి మూవీని కొంచం కాపాడిందని చెప్పవచ్చు.అసలు ఈ సినిమా కథ మొత్తం సెకండ్ హాఫ్ లోనే ఉంది.సెకండ్ హాఫ్ లో చూపించిన పాయింట్స్ ని ఫస్ట్ హాఫ్ లో రివర్స్ స్క్రీన్ ప్లే తో కొన్ని సీన్స్ ని యాడ్ చేయాల్సింది.ఇటీవల వచ్చి బిగెస్ట్ హిట్ గా నిలిచిన విజయ్ సేతుపతి మహారాజ మూవీ ఇదే సూత్రాన్ని ఫాలో అయ్యి ఘన విజయాన్ని అందుకుంది.దయానా క్యారక్టర్ తీరు తెన్నులు గాని,పుట్టుకతో అంగవికలాంగులైన పిల్లల పట్ల ఆమె చూపించే ప్రేమకి సంబంధించిన సన్నివేశాలన్నీ చాలా బాగున్నాయి.అదే పిల్లల పట్ల నాన్సీ డానియల్ కి అభిప్రాయాన్ని చూస్తే ఒళ్ళు జలతరించకమానదు. కాకపోతే నాన్సీ చేసే ప్రయోగాలని ఇంకొంచం లెన్త్ గా చూపించాల్సింది.వ్యూమకి, నాన్సీ డానియల్ నుంచి ఎదురయ్యే సవాళ్ళకి సంబంధించిన సీన్స్ ని మరింతగా రాసుకొని ఉండాల్సింది.

**నటీనటుల సాంకేతిక నిపుణుల పని తీరు :** వ్యూమ అనే క్యారక్టర్ లో ఆది పెర్ఫార్మెన్స్ గురించి ఎంత చెప్పిన తక్కువే అవుతుంది.ఆది కోసమే వ్యూమ క్యారెక్టర్ డిజైన్ చేసారా అనేంతలా తన క్యారక్టర్ లో ఒదిగిపోయాడు.ఒక మనిషిని కాపాడాలనే తాపత్రయం,ఆత్మల లక్ష్యం నెరవేరాలనుకునే ఆది క్యారక్టర్ ప్రేక్షకులని కట్టిపడేస్తుంది.సిమ్రాన్ తో పాటు చాలా ఏళ్ళ తర్వాత సిల్వర్ స్క్రీన్ పై అడుగుపెట్టిన లైలా, లక్ష్మి మీనన్ ఈ ముగ్గురు తమ క్యారక్టర్ పరిధి మేరకు చాలా చక్కగా చేసారు.మిగతా క్యారక్టర్ ల గురించి పెద్దగా చెప్పుకోవడానికి ఏమి లేదు.థమన్ మ్యూజిక్ అండ్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ మూవీకి చాలా హెల్ప్ అయ్యింది.తేలికపాటి సన్నివేశాలు కూడా థమన్ మ్యూజిక్ వల్ల ఎలివేట్ అయ్యి,మూవీకి సరికొత్త హంగు వచ్చింది. అరివళగన్ దర్శకుడుగా సక్సెస్ అయ్యాడు గాని రచయితగా ఫెయిల్ అయ్యాడని చెప్పవచ్చు.శబ్ద తరంగాల పై మరింతగా వర్క్ చేసి,ఆ విషయాన్నీ మాస్ ప్రేక్షకుడికి కూడా అర్ధమయ్యేలా చెప్పలేకపోయాడు. కాకపోతే సీన్స్ ని ఎలివేట్ చేసిన విధానం మాత్రం బాగుంది. ఫొటోగ్రఫీ ఎక్స్ లెంట్. ప్రతి ఫ్రేమ్ కూడా రిచ్ గా ఉండి ప్రేక్షకుడు తన చూపుని పక్కకి తప్పుకొని విధంగా మెస్మరైజ్ చేసింది.నిర్మాణ విలువలు గురించి పెద్దగా చెప్పుకోవాల్సిన పని లేదు.

**పర్స్పెక్టివ్:** పాయింట్ కొత్తది అయినా కూడా కథనాలు మాత్రం రెగ్యులర్ హర్రర్ సినిమాల మాదిరిగా సాగడం వలన 'శబ్దం' ప్రేక్షకులకి కనెక్ట్ అవ్వకపోవచ్చు.పెద్దగా భయపెట్టింది కూడా ఏమి లేదు.

---

పరీక్షల సీజన్ కావడంతో పెద్ద సినిమాలు ఏవీ రిలీజ్ కావడం లేదు. ఇలాంటి టైంలో '14 డేస్ గర్ల్ ఫ్రెండ్ ఇంట్లో' అనే చిన్న సినిమా రిలీజ్ అవుతుంది. పలు హిట్ సినిమాల్లో నటించిన అంకిత్ కొయ్య ఈ సినిమాలో కథానాయకుడు. మరి ఈ సినిమాతో అతను హిట్టు కొట్టాడో లేదో ఈ రివ్యూ ద్వారా తెలుసుకుందాం రండి




**కథ:**

సినిమా కథ ఏంటి అన్నది ట్రైలర్లోనే చాలా వరకు చెప్పేశారు. హర్ష(అంకిత్ కొయ్య) తన గర్ల్ ఫ్రెండ్ అహానా (శ్రియా కొంతం)ని ప్రైవేట్ కలుసుకునే అవకాశం రావడంతో ఆమె ఇంటికి వెళ్తాడు. హీరోయిన్ వాళ్ళ ఇంట్లో వాళ్ళు బయటకి వెళ్లడం వల్ల.. ప్రైవేట్ గా కలుసుకోవడానికి ఆమె అతన్ని పిలుస్తుంది. ఈ క్రమంలో ఆలస్యంగా పడుకోవడం వల్ల హర్ష ఉదయాన్నే నిద్ర లేవలేకపోతాడు. మరోపక్క హీరోయిన్ అతన్ని నిద్రలేపడం ఇష్టం లేక స్పేర్ ఇంటి తాళం ఒకటి అతనికి అందుబాటులో పెట్టి వెళ్తుంది. ఆమె తన ఫ్యామిలీతో వచ్చేలోపు నిద్రలేచి ఇంట్లో నుండి వెళ్లిపొమ్మని ఫోన్ చేసి చెబుతుంది. దీంతో హర్ష తన స్నేహితుడు క్రియేటర్ కిస్(వెన్నెల కిషోర్) కి ఫోన్ చేసి పిలుస్తాడు. అతనికి బాల్కనీలోకి వచ్చి కీ ఇచ్చే ప్రాసెస్లో.. కిస్ కీ పడేస్తాడు. దానిని కట్టిపెట్టి కిస్ హీరోని బయటకి తీసుకొచ్చేలోపు హీరోయిన్ ఫ్యామిలీ మెంబర్స్ ఇంటికి తిరిగి వచ్చేస్తారు.దీంతో హీరో అలాగే అతని స్నేహితుడు హీరోయిన్ ఇంట్లో లాక్ అయిపోతారు. 14 రోజుల వరకు వాళ్ళు బయటపడలేని పరిస్థితి ఏర్పడుతుంది. ఫైనల్ గా వాళ్ళు ఎలా బయటపడ్డారు.. ఈ మధ్యలో వాళ్లకి ఎదురైన పరిస్థితులు ఏంటి? అనే ప్రశ్నలకి సమాధానమే '14 డేస్ గర్ల్ ఫ్రెండ్ ఇంట్లో' మిగిలిన కథ.

**విశ్లేషణ :**

చెప్పుకోవడానికి కథ ఏమీ లేని ఈ సినిమాని దర్శకుడు శ్రీహర్ష మన్నే తన టేకింగ్ తో మేనేజ్ చేయాలి అని ప్రయత్నించాడు. ఇందులో భాగంగా కామెడీని మిక్స్ చేయాలని ఫిక్స్ అయ్యాడు. కానీ దురదృష్టానికి అది ఎంత మాత్రం పేలలేదు. యూట్యూబ్లో వదలాల్సిన ఒక ఎక్స్టెండెడ్ షార్ట్ ఫిలింని అతను ఓటీటీ కోసం చేశాడు అని చెప్పడమే కన్విన్సింగ్ గా అనిపించదు. అలాంటిది బిగ్ స్క్రీన్ కోసం చేశారు అంటే.. ఎందుకు కన్విన్సింగ్ గా అనిపిస్తుంది? వెన్నెల కిషోర్ వంటి స్టార్ కమెడియన్ ను పెట్టుకుని కూడా అతను కామెడీ పండించలేకపోయాడు అంటే.. రైటింగ్ ఎంత వీక్ గా ఉందో అర్థం చేసుకోవచ్చు. యూత్ ని టార్గెట్ చేసి '14 డేస్ గర్ల్ ఫ్రెండ్ ఇంట్లో' అనే టైటిల్ ను పెట్టారు. నిబ్బానిబ్బి బ్యాచ్ ను టార్గెట్ చేయడానికి ట్విట్టర్, డిజిటల్ వంటి వాటిలో ఎక్కువగా సినిమాని ప్రమోట్ చేశారు.వాళ్లకి కావాల్సిన సీన్లు ఏవో సినిమాలో ఉంటాయనే ఆశ కూడా ఆ ప్రమోషన్స్ లోనే చంపేశారు. పోనీ ఒకవేళ సినిమాలో ఇంకేమైనా ఉంటాయేమో అని వారు ఆశపడి వచ్చినా.. కాసేపటికే వాళ్ళు విరక్తితో బయటకి వెళ్లిపోవడం తప్ప.. వాళ్ళు కూడా చేసేది ఏమీ ఉండదు. హాస్యం కూడా అపహాస్యం అయ్యింది కాబట్టి.. ఆ రకంగా కూడా సినిమా ఎంగేజ్ చేయదు. సత్య కోమల్ ఈ సినిమాకి నిర్మాత. కానీ కనీస స్థాయి నిర్మాణ విలువలు లేకుండా ఈ చిత్రాన్ని ఆయన రూపొందించారు. సోమ శేఖర్ సినిమాటోగ్రఫీ యూట్యూబ్ షార్ట్ ఫిలిమ్స్ కంటే తక్కువ స్థాయిలో ఉండటం వల్ల.. సినిమా చూస్తున్నామనే ఫీలింగ్ రాదు. ఇక ప్రదీప్ రాయ్ ఎడిటింగ్ గురించి చెప్పుకోవాలి అంటే.. ఉన్న గంటన్నర కంటే కూడా ఇంకాస్త ఎక్కువ కట్ చేసి ఉండాల్సింది కదా అని అనిపిస్తుంది.

**నటీనటుల విషయానికి వస్తే..**

మొన్నామధ్య వచ్చిన 'ఆయ్' సినిమాలో తన గర్ల్ ఫ్రెండ్ కాదు కాదు ఆంటీ ( సరయు) ని కలవడానికి వెళ్లి.. ఆమె భర్త వచ్చే టైంకి ఆమె ఇంట్లో ఇరుక్కుపోతాడు. ఆ ఒక్క లైన్ తోనే '14 డేస్ గర్ల్ ఫ్రెండ్ ఇంట్లో' సినిమా కూడా ఉంటుంది. 'ఆయ్' లో ఆ ఒక్క సీన్ చేశాక కూడా ఈ సినిమా చేయాలని అంకిత్ కొయ్య ఎందుకు అనుకున్నాడో అతనికే తెలియాలి. బహుశా పారితోషికం ఎక్కువ ఆఫర్ చేయడం వల్ల చేసేశాడేమో. ఇక హీరోయిన్ శ్రియ కొంతం ఒకటి, రెండు ఎక్స్ప్రెషన్స్ కే పరిమితమైంది. వెన్నెల కిషోర్ కూడా కొత్తగా చేసింది ఏమీ లేదు. అతని పెర్ఫార్మన్స్ కూడా కొన్ని సందర్భాల్లో చిరాకు తెప్పిస్తుంది. ఇక ఇంద్రజ వంటి సీనియర్ నటీనటులను కూడా సరిగ్గా వాడుకోలేకపోయారు. మిగతా వాళ్ళ పాత్రలు కూడా రిజిస్టర్ కావు.

**ప్లస్ పాయింట్స్ :** గంటన్నర రన్ టైం మాత్రమే ఉండటం

**మైనస్ పాయింట్స్ :** మిగతావన్నీ

**చివరిగా..**

'14 డేస్ గర్ల్ ఫ్రెండ్ ఇంట్లో' సినిమాకి వెళితే ఇందులో హీరో బుక్కైనట్టు ప్రేక్షకులు కూడా బుక్కై పోయినట్టే..!

(గమనిక: వ్యక్తిగత జాతకము అనగా వ్యక్తి పుట్టి నపుడు అతని సమయం, స్థలం, జన్మ వివరాలు ఆధారముగా నిర్మించిన జన్మకుండలి ప్రకారము వ్యక్తికి నడుస్తున్న దశలు, అంతర్దశలు ప్రధానము. గోచారం ఫలితాలు చూసుకునేటప్పుడు ప్రధానముగా వ్యక్తిగత జాతకము లోని దశ అంతర్దశలు కూడా కలిపి చూసుకోవాలి. గోచార రీత్యా రాశి ఫలాలు అశుభము గా ఉండి దోషాలు ఉన్నప్పటికీ, జననకాల దశ ఫలములు శుభము గా ఉంటే రాశి ప్రస్తుత అశుభ ఫలితాలు స్వల్పంగానే ఉంటాయి. చిన్న చిన్న పరిహారాలు పాటించి శుభ ఫలితాలు పొందగలరు)


నిర్వహణ :

స్వర్ణకంకణ సన్మానిత,
జ్యోతిష్య చూడామణి,
జ్యోతిర్వాస్తు ప్రజ్ఞా విశారద
డా॥ఈడ్పుగంటి
పద్మజారాణి



91 9849250852,
91 7506976164
padma.suryapaper@gmail.com


# 9.3.2025 నుండి 15.3.2025 వరకు ద్వాదశ రాశి ఫలితాలు



## మేష రాశి

అశ్విని 1,2,3,4 పాదములు , భరణి 1,2,3,4 పాదములు కృత్తిక 1వ పాదము

వారం ప్రారంభంలో మీ సామర్థ్యానికి తగిన గుర్తింపు. వ్యక్తుల సహకారం బాగుంటుంది రహస్య శత్రువుల వల్ల ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ ఆత్మీయులైన వ్యక్తులతో చర్చించి సమన్వ యపరిచి పరిస్థితులను అధిగమించ గలుగుతారు. నిర్ణయ సామర్థ్యం ఉంటుంది ప్రశాంతత పెరుగుతుంది వృత్తిలో నిర్ణయాలు తీసుకుంటారు. కుటుంబములోని ముఖ్య వ్యక్తులతో, వారి యొక్క సహకారంతో వ్యాపారంలో అభివృద్ధి సాధిస్తా రు. వ్యాపార అంశాలు శ్రమ, అధిక ఒత్తిడితో కూడుకొని ఉన్నప్పటికీ మీ సహజ సృజనాత్మకతతో మంచి ఆలోచనలతో సరియైన కమ్యూనికేషన్ తో అనుకున్నవి సాధించ గలుగుతారు. విద్యార్థులు విద్యా సంబంధమైన విషయాలలో కొంత శ్రద్ధ చూపించాలి ముఖ్యంగా తల్లి ఆరోగ్యం గృహ వాతావరణం పెట్టుబడులు చర్చలకి వస్తాయి.



## వృషభరాశి

కృత్తిక 2,3,4 పాదములు ,రోహిణి 1,2,3,4 పాదములు మృగశిర 1,2 పాదములు

వారం ప్రారంభంలో పరుషమైన మాటల వల్ల, ఆర్థిక సంబంధమైన అంశాలు అపార్థాలు చికాకులు రాకుండా కుటుంబ సభ్యులతో, స్నేహితులతో జాగ్రత్త వహించాలి. ఉద్వేగాలు నియంత్రించుకోవాలి. ప్రయాణ విషయాలు, తొందరపాటు నిర్ణయాలు, డ్రైవింగ్ సంబంధించి జాగ్రత్తలు తీసుకోవాలి. సంతానానికి విద్యా సంబంధమైన విషయాలలో అభివృద్ధి, జీవిత భాగస్వామికి వృత్తికి సంబంధించిన అంశాలలో తగిన గుర్తింపు గౌరవం, నూతన అవకాశాలు. పలుకుబడి కలిగిన గౌరవనీయులైన గురు సంబంధీకులు, కళా రంగంలో ఉన్న వ్యక్తుల్నికలుస్తారు. వారం మధ్యలో మంచి నిర్ణయాలు తీసుకుంటారు పరాక్రమం పెరుగుతుంది, కింద వ్యక్తులు మీకు సహకారము ఇస్తారు. వృతి విషయాలలో అధికారులతో ఆకస్మిక చికాకులు



## మిధున రాశి

మృగశిర 3,4 పాదములు, ఆరుద్ర 1,2,3,4 పాదములు పునర్వసు 1,2,3 పాదములు

వారం ప్రారంభంలో ఆరోగ్య సంబంధమైన ఖర్చులు అధికంగా ఉంటాయి ఆకస్మిక నిర్ణయాలు. సంతానము విద్యా విషయాలు, ప్రశాంతతని తగ్గిస్తాయి. కుటుంబ వాతావరణం, ఆర్థిక అంశాలు చర్చలు ఘర్షణాత్మకంగా ఉం డే అవకాశం వీలైనంత మౌనం మంచిది. మాటల వల్ల అపార్థాలు రాకుండా ఉండడం మేలు. తదుపరి మీ సామర్థ్యం పెరుగుతుంది,ఆర్థిక విషయాలు హెచ్చుతగ్గులు. రుణముల విషయంలో రుణదాతలు ఒత్తిడి అధికంగా ఉంటుంది. తండ్రిగారి సహకారం లభిస్తుంది. ఇతరుల సహాయంతో మీ పనులు సులభంగా నెరవేర్చుకోగలుగుతారు, తండ్రి ఆరోగ్యం మీద శ్రద్ధ తీసుకుంటారు. ఉన్నతస్థాయి వ్యక్తులతో సలహా సంప్రదింపులు



## కర్కాటక రాశి

పునర్వసు 4వ పాదము పుష్యమి 1,2,3,4 పాదములు ఆశ్లేష 1,2,3,4 పాదములు

వారం ప్రారంభంలోముఖ్యంగా భావ ప్రకటన సమయంలో భావోద్రేగాలను నియంత్రించుకోవాలి. మానసిక ఒత్తిడి విషయంలో యోగ మెడిటేషన్ మంచిది. ముఖ్యమైన విషయాలు, గవర్నమెంట్ సంబంధ పనుల విషయం, రుణములు ఆర్థిక అంశాలు వాయిదా పడ్డం, ఆలస్యాలు చికాకును కలిగిస్తాయి. సమయానికి ఆహార స్వీకరణ నిద్ర విశ్రాంతి అవసరం. బంధువర్గంతో మాట పట్టింపులు లేకుండా ముందుకు వెళ్లాలి. అధిక ఒత్తిడి శ్రమ, ముఖ్యముగా వ్యాపార భాగస్వామి వ్యవహారాలలోనూ ప్రయాణాలలోనూ అధికంగా ఉంటాయి. జీవిత భాగస్వామి తరుపు బంధువులతో ఆర్థిక, సహకార సంబంధమైన విషయాలలో చికాకు



## సింహ రాశి

మఖ 1,2,3,4 పాదములు, పుబ్బ 1,2,3,4 పాదములు ఉత్తర 1వ పాదము

వారం ప్రారంభంలోఆగిన పనులు ముందుకు సాగుతాయి చిన్ననాటి మిత్రులను కలుస్తారు. వృత్తి సంబంధమైన విషయాలు కొంతవరకు అనుకూలం. ఆర్థిక అంశాలు, పెద్దల సహకారం లభిస్తాయి. శత్రు రోగ రుణాలు మీద విజయం సాధిస్తారు. రుణాలు వసూలు అవుతాయి రోగ నిరోధక శక్తి పెరుగుతుంది పోటీలలో విజయాలు సాధిస్తారు. పడిన శ్రమకి తగిన ప్రతిఫలం లభిస్తుంది సంఘంలో గుర్తింపు గౌరవం లభిస్తుంది వారం మధ్యలో వృత్తిలో శ్రమ, ఖర్చులు, సమయానికి విశ్రాంతి లోపం. కొలీగ్స్ సహకారంతో సమ యానికి పనులు నిర్వర్తించడానికి, పై అధికారులతో మాట పడకుండా ఉండడానికి అధిక శ్రమ చేస్తారు. తదుపరి ఆరోగ్యము, ఆర్థిక అంశాలు కొంత ఇబ్బంది, పనులు వాయిదా వేస్తారు.



## కన్యా రాశి

ఉత్తర 2,3,4 పాదములు, హస్త 1,2,3,4 పాదములు చిత్త 1,2 పాదములు

వారం ప్రారంభంలోవృత్తిపరమైన విషయాలలో మీ ఆలోచనలు ఆశించిన స్థాయిలో ఫలితములు కొంతవరకు ఉంటాయి. శ్రమ బాధ్యతలు అధికంగా ఉంటాయి గౌరవం దక్కుతుంది వృత్తి సంబంధించిన విషయాలలో మార్గదర్శకులతో పెద్దలతో కొలీగ్స్ తో విభేదాలు రాకుండా జాగ్రత్తగా ఉండాలి. ప్రశాంతత తక్కువగా ఉంటుంది. ఆర్థిక అంశాలు అనుకూలం. ఆత్మీయులైన ఇష్టమైన వ్యక్తులు సంప్రదింపులు సామాన్యం. వారం మధ్యలో ఎదురుచూస్తున్న వర్తమానాలు అందుకుంటారు, ఆగిన పనులు ముందుకెడతాయి. ఆర్థిక విషయాలు, సంతాన విషయాలు, ఉపాసన అనుకూలంగా ఉంటాయి. తల్లితరపు బంధువులతో మీ ఆలోచనలు అనుకూలంగా ఉంటాయి. సంతోషకరమైన వాతావరణాన్ని గడుపుతారు.



## తులారాశి

చిత్త 3,4 పాదములు స్వాతి 1,2,3,4 పాదములు , విశాఖ 1,2,3 పాదములు

వారం ప్రారంభంలోదూర ప్రయాణాలు ఒత్తిడి అలసటతో కార్యాలు ప్రారంభిస్తారు కుటుంబ కార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి. ఆర్థిక సంబంధమైన విషయాలు, శుభకార్యాల నిమిత్తం చర్చలు జరుగుతాయి. కుటుంబ పెద్దల్ని శ్రేయోభిలాషులని కలిసి వారి ఆశీస్సులు తీసుకుంటారు. ఉన్నత విద్య కొరకు ప్రయత్నం చేసే విద్యార్థులకు శ్రమతో ఫలితాలు. వారం మధ్యలో వృత్తి సంబంధమైన విషయాలు. మీ సృజనాత్మకత, కొలీగ్స్ సహకారంతో పనులు పూర్తి చేయడం, వ్యాపార వ్యవహారాలు అనుకూలంగా ఉండడం, ఆశించిన ఫలితాలు. ఎదురుచూసిన వార్తలు అందుకుంటారు ఆలోచనలు ఫలిస్తాయి. శత్రువుల మీద విజయం సాధిస్తారు రుణసంబంధమైన విషయాలు అనుకూలంగా ఉంటాయి



## వృశ్చిక రాశి

విశాఖ 4 పాదము అనురాధ 1,2,3,4 పాదములు, జ్యేష్ఠ 1,2,3,4 పాదములు

వారం ప్రారంభంలో మానసికంగా ఏదో తెలియని నిరాశ గందరగోళం. మాటల విభేదాలు రాకుండా జాగ్రత్తగా ఉండాలి. కుటుంబ సభ్యులతో ఘర్షణాత్మకమైన వైఖరి. అన్నదమ్ములతో మాట పట్టింపులు రాకుండా జాగ్రత్త వహించాలి. అనుకోని ఆందోళనలు, ఆకస్మిక ప్రయాణాలు చికాకులు ఇబ్బంది కలిగిస్తాయి. ముఖ్యమైన కార్యక్రమాలు వాయిదా. ఆరోగ్యం ప్రత్యేక శ్రద్ధ. ప్రశాంతత కొరకు మెడిటేషన్ దైవారాధన ఆధ్యాత్మిక ప్రదేశ సందర్శన. వారం మధ్యలో ఉన్నత విద్య కొరకు ప్రయత్నం చేస్తే విద్యార్థులకు మిత్రుల సహకారంతో అవకాశాలు. జీవిత భాగస్వామి బంధువుల సహకారంతో వ్యక్తులకు ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తిపరమైన విషయాలలో అధికారులతో రాజకీయ నాయకులతో చర్చించి కొత్త నిర్ణయాలు తీసుకుంటారు. ఉన్నత స్థాయి ఉన్నత అధికారుల మాట సహాయంతో వృత్తిపరమైన అభివృద్ధి.



## ధనస్సు రాశి

మూల 1,2,3,4 పాదములు పూర్వాషాఢ 1,2,3,4 పాదములు ఉత్తరాషాఢ 1వ పాదము

ప్రారంభంలో ఉద్వేగాలు చాలా అధికంగా ఉంటాయి. నూతన వ్యక్తులతో వ్యాపార భాగస్వాములతో ఆర్థికపరమైన విషయాలలో ఘర్షణాత్మకమైన పరిస్థితులు రాకుండా జాగ్రత్త పడాలి. అప్పుడే మైత్రి బంధాలు బలపడతాయి, తగిన గుర్తింపు గౌరవం. ఇంతకుముందు ఇచ్చిన వ్యక్తుల దగ్గర నుంచి రావలసిన ధనాన్ని కొంతమేర అందుకుంటారు. ఆకస్మికమైన ఆధ్యాత్మిక పరమైన ఖర్చులు డొనేషన్లు చారిటబుల్ ట్రస్టుల విషయంలోనూ శుభకార్యాల నిమిత్తం అధికంగా ఉంటాయి. వారం మధ్యలో ఆరోగ్య విషయంలో శ్రద్ధ తీసుకోవాలి. ముఖ్యంగా పనులు వాయిదా ఆటంకాలు చికాకును కలిగిస్తాయి మానసిక ప్రశాంతత తగ్గుతుంది. ఉద్వేగాలను నియంత్రించుకోవాలి. రోగ నిరోధక శక్తిని పెంచుకుంటూ, యోగ మెడిటేషన్ మొదలైంది చేయడానికి ప్రయత్నం చేయాలి.



## మకర రాశి

ఉత్తరాషాఢ 2,3,4 పాదములు, శ్రవణం 1,2,3,4 పాదములు ధనిష్ఠ 1,2 పాదములు

వారం ప్రారంభంలో రోగ నిరోధక శక్తిని పెంచుకోవాలి నైపుణ్యాలు పెరుగుతాయి. సంతృప్తి తక్కువగా ఉంటుంది. శ్రమతో కార్యక్రమాలు ప్రారంభిస్తారు. వృత్తికి సంబంధించిన విషయాలు కొంతవరకు లాభదాయకంగా ఉంటాయి. ఆరోగ్య విషయంలో శ్రద్ధ అవసరం శ్రమతో గౌరవాన్ని ఆదాయాన్ని పెంచుకుంటారు. శత్రువుల మీద విజయం సాధిస్తారు. న్యాయ సంబంధమైన విషయాలు అనుకూలంగా ఉంటాయి. నూతన వృత్తుల కొరకు ప్రయత్నాలు ఒక కొలిక్కి వస్తాయి. వారం మధ్యలో మైత్రి బంధాలు బాగుంటాయి సంఘంలో గుర్తింపు గౌరవం అభివృదికరంగా ఉంటుంది. జీవిత భాగస్వామితో అనుకూలమైన వాతావరణం. తదుపరి గృహాలంకరణ కొరకు, వ్యక్తిగత అవసరముల కొరకు కొనుగోలు ప్రయత్నం చేస్తారు



## కుంభ రాశి

ధనిష్ఠ 3,4 పాదములు శతభిషం 1,2,3,4 పాదములు, పూర్వాభాద్ర 1,2,3 పాదములు

వారం ప్రారంభంలో ఇష్టమైన వ్యక్తుల కొరకు, లేదా సంతానము అభివృద్ధి కొరకు అధికమైన ఖర్చులు చేస్తారు. తల్లితండ్రుల సహకారంతో భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించుకుంటారు. సృజనాత్మకత బాగుంటుంది. వృత్తిపరమైన విషయాలు అనుకూలంగా ఉంటాయి. ఆదాయం కన్నా శ్రమకి తగిన గౌరవము గుర్తింపు లభిస్తుంది. వ్యాపార భాగస్వాములతో మైత్రి బంధాలు బాగుంటాయి. శ్రమకి తగిన గుర్తింపు గౌరవం లభిస్తుంది. వ్యాపారాన్ని విస్తరించే ఆలోచనలో ఉంటారు. ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. సోషల్ మీడియా మొదలైన చోట్ల మీ నెట్వర్క్ ఉపయోగించి వృత్తి వ్యాపారాల్లో అభివృద్ధి కొరకు కొత్త కమ్యూనికేషన్ విధానాలు రూపొందిస్తారు. వ్యాపార భాగస్వాములతోనూ, ఉన్నతాధికారులు రాజకీయ నాయకులు వారి సహకారం.



## మీనరాశి

పూర్వాభాద్ర 4 వ పాదము ఉత్తరాభాద్ర 1,2,3,4 పాదములు రేవతి 1,2,3,4 పాదములు

చంద్రుడు కుజునితో కలిసి చతుర్ధ స్థానంలో ఉండటం వల్లప్రశాంతత తక్కువగా ఉంటుంది. ముఖ్యంగా ఉన్నత విద్య, దూర ప్రయాణాలు మొదలైన విషయాలల, సిరాస్తులు, తల్లి ఆరోగ్యం, విద్యా సంబంధమైన విషయాలు, గృహ వాహన అంశాల మీద ఎక్కువ ఫోకస్ చేస్తారు. తండ్రి పెద్దల సహకారం అందుతుంది. ఆధ్యాత్మిక ఆలోచనలు అధికంగా ఉంటాయి. విద్యార్థుల కష్టంతో పనిచేసే శ్రమతో విజయాలు సాధిస్తారు. వ్యక్తిగత ఆరోగ్యం మీద, ముఖ్యంగా కంటికి సంబంధించిన శ్రద్ధ అవసరం. ధైర్యం, పరాక్రమం, నిర్ణయ సామర్థ్యం, కమ్యూనికేషన్ విధానం పెరుగుతాయి. వారం మధ్యలో సంతానం యొక్క అభివృద్ధి ఎదుగుదల కొరకు ఆందోళన అధికంగా ఉంటుంది. మీ ఆలోచనలు ఫలిస్తాయి


రీతు వర్మ